


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY





SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 141 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ శుక్రవారం 31 జనవరి 2025 పేజీలు : 12 వెల : 2/-


### యూఎస్‌లో భారతీయులకు

## ట్రంప్ భయం



వాషింగ్టన్ : ఊహించినట్టే– అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసపై ఉక్కు పాదం మోపుతున్నారు. అక్రమంగా తమ దేశంలో నివసిస్తోన్న ఏ ఒక్కడ్నీ వదలట్లేదు. వెంటాడుతున్నారు. చాలామందిని ఇప్పటికే చేతికి బేడీలు వేయించి మరీ వాళ్ల దేశానికి పంపించారాయన. ఇప్పుడు దీన్ని మరింత కఠినతరం చేసే దిశగా చర్యలు చేపట్టారు. అమెరికాకు అక్రమంగా వలస వచ్చే వివిధ దేశాల పౌరులపై గతంలోనే ఘాటు వ్యాఖ్యలు చేశారు ట్రంప్. గత ఏడాది ఆగస్టులో ఎన్నికల ప్రచార సమయంలో ఎలాన్ మస్క్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు చేశారు. అక్రమ వలసదారులను రాడికల్స్‌గా, టెర్రరిస్టులుగా అభివర్ణించారు డొనాల్డ్ ట్రంప్. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపుతానని తేల్చి చెప్పారు. అలాంటి వాళ్లు అమెరికా గడ్డపై నివసించడానికి ఏ మాత్రం అర్హులు కారనీ స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు కలకలం రేపాయి అప్పట్లో. ఇప్పుడు దాన్ని కార్యాచరణలోకి తీసుకొచ్చారు డొనాల్డ్ ట్రంప్. ఇందులో భాగంగా– అధ్యక్షుడిగా బాధ్యతలను స్వీకరించిన వెంటనే జన్మతః పౌరసత్వ హక్కును రద్దు చేసి పడేశారు. నాన్

మిగతా 2లో..

## అమెరికా విద్యార్థి వీసాల్లో మార్పులు




వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచీ అక్రమ వలసదారులపై కీలకంగా దృష్టి సారించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే పలువురు అక్రమ వలసదారులను వారి వారి స్వదేశాలకు మిలటరీ విమానాల్లో పంపించేసిన ట్రంప్.. మరికొంతమందిని మాత్రం జైలుకు పంపించారు. ఈ సమయంలో ఇప్పుడు విద్యార్థులపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. అమెరికాలో అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్న ట్రంప్ సర్కార్.. తాజాగా అమెరికాలో వలస చట్టాల అమలును పునరుద్ధరించడంపై విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా.. దీనిపై హౌస్ కమిటీ విచారణ చేపట్టింది. ఈ సమయంలో చట్టసభ సభ్యులు పలు సూచనలు చేశారు. భారత్ తో పాటు దాదాపు 32 దేశాలకు చెందిన విద్యార్థులు విద్యార్థులు

మిగతా 2లో..

## బడ్జెట్ భేటీకి కేంద్రం, విపక్షాలు సిద్ధం



న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ : పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు రేపు ప్రారంభం కాబోతున్నాయి. అసలే మందగిస్తున్న ఆర్థిక వ్యవస్థ, ఉరుముతున్న ట్రంప్.. ఎటు చూసినా సవాళ్లే కనిపిస్తున్న వేళ కేంద్రలోని ఎన్డీయే ప్రభుత్వం ఈ ఏడాది సాధారణ బడ్జెట్ పార్లమెంట్ లో ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. అదే సమయంలో ప్రభుత్వ వైఫల్యాలను సిద్ధం చేసుకుని పార్లమెంట్ సమావేశాల వేదికగా ఉక్కిరి బిక్కిరి చేసేందుకు విపక్ష ఇండియా కూటమి కూడా సిద్ధమైంది. దీంతో రేపటి నుంచి హెూరాహెూరీ పోరు తప్పేలా లేదు. వరుసగా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న నరేంద్ర మోడీకి తొలిసారి బడ్జెట్ రూపంలో పెను సవాల్ ఎదురవుతోంది. దీనికి కారణం ఆర్థిక వ్యవస్థ నెమ్మదించడమే. అలాగే భారతీయులపై ఉరుముతున్న ట్రంప్ ఎక్కడ టార్గెట్ చేస్తాడన్న భయం కూడా కేంద్రాన్ని వెంటాడుతోంది. ఇప్పటికే భారతీయుల్ని వలసల పేరుతో

మిగతా 2లో..



# బడ్జెట్ భేటీ !

## బాబు 'విజన్' కనిపిస్తుందా?

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్ నేతృత్వంలో ఈ సమావేశం జరగనుంది. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టే పలు బిల్లులు, ప్రభుత్వ కార్యకలాపాలను అఖిలపక్షానికి కేంద్ర ప్రభుత్వం తరపున రాజనాథ్ సింగ్ వివరించనున్నారు. పార్లమెంటు సమావేశాలు సజావుగా సాగేందుకు సహకరించాలని కొరనున్నారు. అఖిల పక్ష సమావేశానికి పార్లమెంటులో ప్రాతినిధ్యం ఉన్న అన్ని పార్టీల పార్లమెంటరీ పక్ష నాయకులను ఆహ్వానించారు. దీనిలో టీడీపీ కీలకమైంది. పైగా ఎన్డీయే కూటమి సర్కారులో బలమైన మిత్రపక్షంగా కూడా ఉంది. ఈ నేపథ్యంలో 2025–26 వార్షిక బడ్జెట్‌లో చంద్రబాబు విజన్ కనిపిస్తుందని టీడీపీ ఎంపీలు భావిస్తున్నారు. తాజాగా ఒకరిద్దరు ఎంపీలు ఆఫ్ దిరికార్డుగా మాట్లాడుతూ.. కూటమి సర్కారు ఏర్పడిన తర్వాత పూర్తిస్థా యి బడ్జెట్ ప్రవేశ పెడుతున్నారని.. దీనిలో ఏపీకి సంబంధించి చంద్రబాబు విజన్‌కు అనుగుణంగా కొన్ని కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. దీనిలో పాత ప్రాజెక్టులతో పాటు

మిగతా 2లో..

*2025-26 వార్షిక బడ్జెట్‌లో చంద్రబాబు విజన్ కనిపిస్తుందని టీడీపీ ఎంపీలు భావిస్తున్నారు. తాజాగా ఒకరిద్దరు ఎంపీలు ఆఫ్ దిరికార్డుగా మాట్లాడుతూ.. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు.. జనవరి 31 నుంచి ప్రారంభం అవుతున్నాయి. తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించనున్నారు. అనంతరం ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశ పెట్టనున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ రోజు అఖిలపక్ష సమావేశం నిర్వహించనుంది.*

## ఒంటరైన రాహుల్

### కేజ్రీవాల్ వైపే ఇండియా కూటమి !



న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ కీలక సమీకరణాలు తెర పైకి వస్తున్నాయి. ఫిబ్రవరి 3న ప్రచారం ముగియనుంది. దీంతో, మూడు ప్రధాన పార్టీలు తమ ప్రచార సరళి మార్చారు. హామీలు గుప్పిస్తున్నారు. ప్రతీ వర్గాన్ని ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఢిల్లీ ఎన్నికల్లో యమునా నదీ వివాదం ఇప్పుడు బీజేపీ – ఆప్ మధ్య ప్రధాన ప్రచార అస్త్రం అయింది. అనూహ్యంగా ఇండియా కూటమి పార్టీలు కాంగ్రెస్ ను కాదని.. ఆప్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారం చేస్తున్నాయి. దీంతో, బీజేపీ కొత్త గేమ్ మొదలు పెట్టింది. ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు అనూహ్య పరిణామాలు ఎదురవుతున్నాయి. ఢిల్లీలో తొలుత త్రిముఖ పోరు అని భావించినా.. ప్రస్తుతం ఆప్ – బీజేపీ మధ్య ప్రధాన పోటీ కనిపిస్తోంది. ఆప్ నేతలు డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నారు. బీజేపీ సైతం ఎంపిక చేసిన

మిగతా 2లో..

### నామినేటెడ్ పోస్టుకు జీవీ రెడ్డి

## 100 శాతం న్యాయం



అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండు విడతల్లో 79 కార్పొరేషన్లకు పాలకవర్గాలను నియమించారు. తొలి విడత 20 కార్పొరేషన్లు, రెండో విడతలో 59 కార్పొరేషన్లకు చైర్మన్లు నియమితులయ్యారు. అయితే వీరిలో దాదాపు అందరూ తమ బాధ్యతలను స్వీకరించినా, ఎవరు ఏం చేస్తున్నారో కూడా తెలియడం లేదు. కానీ, ఒకే ఒక్కడు మాత్రం తన పదవికి వంద శాతం న్యాయం చేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఆ ఒక్కడే ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ జీ.వీ.రెడ్డి. ప్రతిపక్షంలో ఉండగా పార్టీ అధికార ప్రతినిధి తన స్వరాన్న సమర్థంగా వినిపించిన జీవీ రెడ్డి, ఇప్పుడు ఫైబర్ నెట్ చైర్మన్ గా తనదైన ముద్ర వేస్తున్నారు. అధినేత చంద్రబాబు ఇచ్చిన టాస్క్ ను పూర్తి చేస్తున్నారని అభినందనలు అందుకుంటున్నారు. రాష్ట్రంలో దాదాపు వందకు పైగా కార్పొరేషన్లు ఉన్నాయి. కానీ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించే కార్పొరేషన్లు కొన్నే. అలాంటి వాటిలో ఏపీ ఫైబర్ నెట్ కార్పొరేషన్ అగ్రస్థానంలో ఉంటుంది. చంద్రబాబు 2014లో ముఖ్యమంత్రి అయిన తర్వాత ఏపీ ఫైబర్ నెట్ స్థాపించారు. రాష్ట్రంలో ప్రతి గ్రామానికి బ్రాడ్ బాండ్ సేవలు అందించాలనేది ఈ కార్పొరేషన్ ప్రధాన ఉద్దేశం. 2019కు ముందే రాష్ట్రవ్యాప్తంగా ఫైబర్ నెట్ సేవలను విస్తరించారు. తక్కువ ఖర్చుతో టీవీ, ఇంటర్నెట్, ఫోన్ సౌకర్యం కల్పించారు. ప్రజల ఆదరణ చూరగొన్ని ఫైబర్ నెట్ 2019 తర్వాత పేలవ పనితీరుతో తీవ్రంగా

మిగతా 2లో..

## జనవరి 1 నుంచే కొత్త ఆర్థిక సంవత్సరం ?





న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ : కొత్త ఆర్థిక సంవత్సరం అంటే అందరికీ తెలిసింది అమలులో ఉన్నది ఏమిటంటే ఏప్రిల్ 1 నుంచి మార్చి 31 వరకూ ఉంటుంది. ఇది మొదటి నుంచి అమలులో ఉన్నది. ప్రతీ ఏటా మార్చి నెలలో బడ్జెట్ ని చట్ట సభలలో పెట్టి ఆ నెలాఖరుకు ఆమోదించుకుంటే ఏప్రిల్ 1 నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం మొదలవుతుంది. ఇది శతాబ్దాలుగా సాగుతూ వస్తోంది. అయితే ఏప్రిల్ 1 నుంచి మార్చి 31 అన్న ఆర్థిక సంవత్సర విధానం బ్రిటిష్ ప్రభుత్వం 1867లో తీసుకుని వచ్చింది అది నేటి వరకూ అంతా అనుసరిస్తూ వస్తున్నారు. మార్చి నెల వచ్చేసరికి భారత దేశం

మిగతా 2లో..

### పట్టభద్రుల ఎన్నికలో

## వార్ వన్ సైడే!




అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : ఏపీలో మండలి ఎన్నికల రాజకీయం ఆసక్తికరంగా మారింది. గతంలో ఎన్నడూ లేనట్లు పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికలను అధికార పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. నాలుగు నెలల క్రితమే అభ్యర్థులను ప్రకటించింది. అభ్యర్థుల గెలుపు బాధ్యతను ఎమ్మెల్యేలు, ఎంపీలకు అప్పగించింది. అంతేకాకుండా ఓటర్ల చేరికనూ పర్యవేక్షించడంతోపాటు ఏ మాత్రం ఏమరపాటు వద్దని నేతలను నిరంతరం అప్రమత్తం చేసూనే ఉంది. సాక్ష్యాత్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు

మిగతా 2లో..

## ఒక రోజు–మూడు ఘటనలు

### కూటమికి దిద్దుబాటు అవస్యం!



అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : చూస్తూ కూర్చుంటే తాడు కూడా పామవుతుందన్నట్లు.. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న పరిణామాల ను ఎప్పటికప్పుడు సరిదిద్దుకోకపోతే.. సర్కారుకు చెడ్డ పేరు ఖాయమని అంటున్నారు పరిశీలకులు. ఇప్పటి వరకు ఏం జరిగినా.. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించే బాధ్యతను సీనియర్లకుఅప్పగిస్తూ వచ్చారు. అయితే..వారి మాటలు కూడా బుట్టదాఖలవుతున్నాయి. దీంతో కూటమి నేతల

మిగతా 2లో..

## టార్గెట్ వైఎస్ జగన్

### నాడు కాంగ్రెస్, నేడు బీజేపీ



అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : ఏపీలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. కూటమి కట్టిన మూడు పార్టీలు తమ ఫ్యూచర్ రాజకీయం కోసం కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నాయి. పొత్తులో కొనసాగుతునే రాష్ట్రంలో బలోపేతం అయ్యేందుకు ఇదే సరైన సమయంగా బీజేపీ నాయకత్వం భావిస్తోంది. పవన్ సైతం

మిగతా 2లో..

## జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాలయ్య ?



అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : డాకూ మహరాజ్ హీరో బాలయ్యకు మహారాజ యోగం కొనసాగుతోంది. అది మరింత కాలం అలా సాగుతుందని అంటున్నారు. దాంతో బాలయ్య పట్టిందల్లా బంగారమే అవుతుంది అని చెబుతున్నారు. జాతకాలు నమ్మని వారు సైతం అఖండ తరువాత బాలయ్య సినీ గ్రాఫ్ ఎలా ఒక్కసారిగా పెరిగిపోయిందో చూసి మరీ అవును సుమా అనుకుంటున్నారు. రాజకీయాల్లో చూస్తే బాలయ్య హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా హిందూపురం నుంచి నెగ్గారు. ఆయన సినీ కెరీర్ 50 ఏళ్ళ మైలురాయిని దాటింది. ఇక

మిగతా 2లో..

## ఎడిటర్ వాయిస్

# ఏకపక్ష చర్య

గత ఏడాది ఆగస్టులో మోడీ ప్రభుత్వం లోక్‌సభలో ప్రతిపాదించిన బిల్లులో 14 మార్పులు చేసినట్లు చెబుతున్నారు. అయితే, ఈ మార్పులన్నీ బిజెపి, ఎన్‌డిఎ కూటమిలోని పార్టీలు ప్రతిపాదించినవే కావడం గమనార్హం. జెపిసిలో ఆమోదం పొందడంతో బడ్జెట్ సమావేశాల్లోనే ఈ వివాదాస్పద బిల్లు మరోసారి పార్లమెంటుకు వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. నిజానికి, ఈ బిల్లు విషయంలో మోడి ప్రభుత్వం మొదటి నుండి ఏకపక్షంగానే వ్యవహరిస్తూ వచ్చింది. రాష్ట్రాల జాబితాల్లోకి వచ్చే భూముల అంశంలోకి కేంద్రం చొరబాటుకు ఈ బిల్లు వీలు కల్పిస్తోంది. ముస్లింలకు సంబంధించిన వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులకు స్థానం కల్పించడం ద్వారా వక్ఫ్ ఆస్తులను తన పెత్తనం కిందకు తెచ్చుకోవాలన్న హిందూత్వ శక్తుల పన్నాగం దాగిఉంది. దీనిపై బిల్లును మోడీ ప్రభుత్వం రూపొందించింది. దీంతో భగ్గుమన్న ప్రతిపక్షాలు అప్పట్లో తీవ్ర స్థాయిలో స్పందించాయి. ఈ బిల్లు సమాఖ్య వాదానికి తూట్లు పొడుస్తోందని విమర్శించాయి. సిపిఎం ఎంపి కె. రాధాకృష్ణన్ కేంద్రం ప్రతిపాదించిన బిల్లు ఎలా రాజ్యాంగ వ్యతిరేకమో సోదాహరణంగా వివరించారు. రాజ్యాంగంలోని 25, 26, 27, 28, 29, 30 ఆర్టికల్లకు ఇది విరుద్ధమని చెప్పారు. బిల్లుతో వక్ఫ్‌బోర్డు నామినేటెడ్ బోర్డుగా మారుతుందని, భాగస్వామ్య పక్షాలతో ఎందుకు చర్చించలేదని నిలదీస్తే ప్రభుత్వం నుండి సమాధానం లేదు. ప్రతిపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో వేరే గత్యంతరం లేని స్థితిలో మోడీ ప్రభుత్వం బిల్లును జెపిసికి నివేదించింది. నిష్పక్షపాతంగా చర్చ జరగాల్సిన జెపిసిలో కూడా సంఖ్యాబలాన్ని ఆసరాగా తీసుకుని ఒంటెత్తుపోకడలకు పోయింది. మూడు రోజుల క్రితం జరిగిన జెపిసి తొలి సమావేశంలోనే పదిమంది విపక్ష సభ్యులపై సస్పెన్షన్ వేటు వేయడం ద్వారా జెపిసి తన ఏకపక్ష, పక్షపాత వైఖరిని స్పష్టం చేసిన జెపిసి ఛైర్మన్ ఆ తరువాత కూడా ఆ ధోరణినే కొనసాగించారు. నిర్దేశిత షెడ్యూల్‌ను ముందుకు మార్చడం, సమయం లేదంటూ సభ్యులందరికీ కనీసం మాట్లాడే అవకాశం కూడా ఇవ్వకపోవడం, ప్రతిపక్షాల వినతులను ఏమాత్రం పట్టించుకోకుండా ఏకపక్షంగా, అధికార పక్ష సవరణలతో ఆమోదం పొందినట్లు ప్రకటించారు. ఢిల్లీ ఎన్నికల్లో ప్రజలను మత ప్రాతిపదికన విభజించడం ద్వారా లబ్ధి పొందాలన్న ఏకైక లక్ష్యంతో బిజెపి ఈ తరహా కపట విన్యాసాలకు పాల్పడుతోందన్న విమర్శలు వస్తున్నాయి. తాజా బిల్లు చట్ట రూపం దాల్చితే, ప్రస్తుతం ఉన్న కేంద్ర వక్ఫ్ కౌన్సిల్, రాష్ట్రాల వక్ఫ్‌బోర్డులు రద్దు కావడమో, నామమాత్రావ శిష్టంగా మిగిలిపోవడమో, పరిమితం కావడమో జరుగుతుంది. వివాదంలో ఉన్న భూమిని ప్రభుత్వం నియమించిన అధికారి తనిఖీ చేస్తారని, ఆయన ప్రభుత్వ భూమి అని నిర్ధారిస్తే, వక్ఫ్‌బోర్డుకు ఇక ఎటువంటి హక్కులు ఉండవని జెపిసి ఆమోదించిన సవరణల్లో పేర్కొన్నారు. ఏదైనా ఆస్తిని వక్ఫ్ ఆస్తిగా ప్రకటించడానికి ఇప్పటిదాకా వక్ఫ్ బోర్డుకు ఉన్న అధికారాన్ని కూడా తొలగించారు. ప్రస్తుతం ముస్లిమేతరులు కూడా వక్ఫ్‌కు భూమిని విరాళంగా ఇవ్వవచ్చు. తాజా సవరణల ప్రకారం



అటువంటి అవకాశం ఉండదు. భూమి ఇచ్చే వారు కనీసం ఐదేళ్లపాటు ఇస్లామిక్ మత పద్ధతుల ప్రకారం జీవించినట్లు నిరూపించుకోవాల్సి ఉంటుంది. ఇది ప్రజలకు ఉన్న మత హక్కును హరించడమే! సున్నితమైన ఈ అంశంపై విస్తృత చర్చల ప్రాతిపదికన కాకుండా మోదీ ప్రభుత్వం దుందుడుకుగా, ఏకపక్షంగా వ్యవహరిస్తుండటం దుర్మార్గం! ఈ ఏకపక్ష చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలి.

ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటి పేజీ తరువాయి)

## అమెరికా విద్యార్థి వీసాల్లో మార్పులు

వీసా గడువు దాటినా అమెరికాలోనే ఉంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా స్పందించిన సెంటర్ ఫర్ ఇమిగ్రేషన్ స్టడీస్ కు చెందిన జెస్సికా ఎం.వాఘన్.. 7,000 మంది భారతీయ విద్యార్థులు, ఎక్స్ ఛేంజ్ విజిటర్లు 2023లో వీసా గడువు ముగిసినా అమెరికాలో ఉంటున్నారని చెబుతూ.. ఈ విషయాన్ని కమిటీ దృష్టికి తీసుకొచ్చారు. ఎఫ్.ఎం. వీసాలు పొందినవారు అత్యధికంగా ఈ ఉల్లంఘనలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఇదే సమయంలో... బ్రెజిల్, కొలంబియా, చైనా, భారత్ దేశాలకు చెందిన విద్యార్థులు వీసా గడువు ముగిసినా ఇంకా అమెరికాలోనే ఉన్నారని.. వీరిలో అత్యధికంగా భారతీయుల సంఖ్య 7,000గా ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో.. మారుమూల ప్రాంతాలో ఉన్న అక్రమ వలసదారులను గుర్తించి వెనక్కి పంపేలా ఇంటీరియన్ ఎన్ ఫోర్స్ మెంట్ విధానాన్ని బలోపేతం చేయాలని అన్నారు. ఈ సమయంలో... చదువు పూర్తయిన తర్వాత ప్రతీ విద్యార్థి స్వదేశానికి వెళ్లటానికి సిద్ధంగా ఉండాలని జెస్సికా ఎం. వాఘన్ వెల్లడించారు. ఇదే సమయంలో... హెచ్-1బీ వీసాలకు రెండేళ్ల గడువు మాత్రమే ఉండాలని జెస్సికా పేర్కొన్నారు.. వీటిని అవసరాన్ని బట్టి నాలుగేళ్లకు పొడిగించుకొనేలా అవకాశం ఇవ్వాలని తెలిపారు. అయితే... గ్రీన్ కార్డ్ పిటిషన్ల ఆధారంగా ఆటోమేటిక్ గా పొడిగింపులు లభించకూడదని కమిటీకి సూచించారు. ఇదే సమయంలో.. ప్రస్తుతం అపరిమితంగా ఉన్న రీసెర్చ్, నాన్ ప్రాఫిట్ సహా వీసాల సంఖ్య 75,000లోపే ఉండాలని అన్నారు. కాగా.. అమెరికా పాఠశాలలు, కాలేజీలు, యూనివర్శిటీల్లో పూర్తిస్థాయి విద్యార్థిలా చదువుకునేందుకు ఎఫ్-1 వీసాలు జారీ చేయగా.. వృత్తివిద్యా కోర్సులు, నాన్ అకడమిక్ అవసరాలకు, లాంగ్వేజ్ ట్రైనింగ్ లకు ఎఫ్-1 వీసాలు వాడతారు. ఇప్పుడు ఈ వీసాలు పొందినవారు అత్యధికంగా ఈ ఉల్లంఘనలకు పాల్పడుతున్నట్లు చెబుతున్నారు.

## బడ్జెట్ భేటీకి కేంద్రం, విపక్షాలు సిద్ధం

తరిమేస్తుండటంతో ఆ ప్రభావం కచ్చితంగా కేంద్రం పై పడుతోంది. ఈ నేపథ్యంలో విపక్షాలు ట్రంప్ ను అడ్డుపెట్టి మోడీని టార్గెట్ చేయబోతున్నాయి. గతంలో పూర్తి మెజార్టీతో ప్రభుత్వాలు నడిపి, బడ్జెట్లు ప్రవేశపెట్టిన మోడీ సర్కార్ కు ఇది తొలి మెజార్టీ లేని ప్రభుత్వ బడ్జెట్ గా మిగులబోతోంది. ముఖ్యంగా ఈసారి 240 సీట్లకే పరిమితమైన బీజేపీపై ఈ ఒత్తిడి బాగానే ఉంది. అదే సమయంలో కుంభమేళాలో జరిగిన తొక్కిసలాట సైతం విపక్షాలకు రాజకీయంగా ఓ అస్త్రాన్ని అందించింది. మందగిస్తున్న ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలన్నా, దేశంలో పెరుగుతున్న ప్రతికూలతను నియంత్రించాలన్నా మోడీకి ఈ బడ్జెట్ చాలా కీలకంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో బడ్జెట్ జనరంజకంగా ఉండకపోతే మాత్రం విపక్షాల నుంచి విమర్శల దాడి తప్పకపోవచ్చని అంచనా.

## ట్రంప్ భయం

అమెరికన్లకు జన్మించిన పిల్లలకు ఆటోమేటిక్ ఆ దేశ పౌరసత్వం లభించే విధానానికి స్వస్తి పలికారు. అదే సమయంలో మెక్సికో సరిహద్దులకు భారీగా దళాలనూ పంపించారు. ఇప్పుడు తాజాగా అక్రమ వలసదారులను గ్వాంటెనామో బే జైలుకు పంపిస్తానంటూ హెచ్చరించారు. దీనికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేయనున్నట్లు ప్రకటించారు. 30,000 మందికి పైగా అక్రమ వలసదారులను గ్వాంటెనామో జైల్నుక తరలించేలా చర్యలు తీసుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటానని వెల్లడించారు. బుధవారం ఆయన వైట్ హౌస్‌లో మాట్లాడారు. చోరీలు, హింసాత్మక నేరాలకు పాల్పడే వాళ్లు, ఎలాంటి డాక్యుమెంట్లు లేకుండా తమ దేశంలో నివసిస్తోన్న వారిని నిర్బంధించడానికి అనుమతించే బిల్లుపై సంతకం చేస్తానని పేర్కొన్నారు. గ్వాంటెనామో బే జైలులో 30,000 బెడ్స్ సిద్ధం చేయిస్తానని, అక్కడ వాళ్లకు ఆశ్రయం కల్పిస్తానంటూ చురకలు అంటించారు. ఈ మేరకు పెంటగాన్, హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగానికి ఆదేశిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేస్తున్నట్లు డొనాల్డ్ ట్రంప్ తేల్చి చెప్పారు. అమెరికాలో అక్రమంగా నివసించే వాళ్లను ఏలియన్లుగా అభివర్ణించారు. 9/11 దాడులకు పాల్పడిన అల్-ఖైదా ఉగ్రవాదులను కూడా గ్వాంటనామో జైలుకు తరలించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

## ఒంటరైన రాహుల్

నేతలను.. మిత్రపక్షాల నాయ కులను ప్రచారంలోకి దించుతోంది. ప్రధాని మోదీ ప్రచారం ప్రారంభించారు. అటు కాంగ్రెస్ నుంచి రాహుల్ గాంధీ మాత్రమే స్టార్ క్యాంపెయినర్ గా కనిపిస్తున్నారు. ఇండియా కూటమిలో కాంగ్రెస్ ప్రధాన పార్టీగా ఉన్నా.. ఇప్పుడు మిగిలిన పార్టీలు మాత్రం ఢిల్లీ ఎన్నికల్లో ఆప్ కు మద్దతు గా నిలిచాయి. ప్రచారంలోనూ ఆప్ కోసం పని చేస్తున్నాయి.ఇండియా కూటమిలో భాగస్వాములుగా ఉన్న సమాజ్ వాదీ తో పాటుగా తృణమూల్ కాంగ్రెస్ పార్టీ సైతం ఢిల్లీలో కేజ్రీవాల్ వైపే నిలబడ్డాయి. ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ తో పాటుగా ఆ పార్టీ ఎంపీలు ఢిల్లీలో ఆప్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేసారు. ఇక, టీఎంసీ ఎంపీ శతృఘ్నసిన్హా సైతం ఆప్‌కు మద్దతుగా ఢిల్లీలో ఎన్నికల ప్రచారంలోకి దిగుతున్నారు. బీజేపీ నుంచి కేంద్ర మంత్రులకు నియోజకవర్గాల వారీగా బాధ్యతలు కేటాయించారు. 2013 నుంచి వరుసగా ఢిల్లీలో అధికారం దక్కించుకుంటున్న ఆప్ తిరిగి తమ సత్తా చాటాలని భావిస్తోంది. బీజేపీ మాత్రం ఈ సారి గెలవాలనే పట్టుదలతో వ్యూహాలు అమలు చేస్తోంది. దీంతో, ఢిల్లీ ఎన్నికల పోరు రాజకీయంగా మరింత ఉత్కంఠ పెంచుతోంది.

## 100 శాతం న్యాయం

నష్టపోయింది. దాదాపు దివాళా అంచుకు చేరింది. ఈ పరిస్థితుల్లో ఈ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన జీవీ రెడ్డి మళ్లీ గాడిలో పెడుతున్నారు. ఇక గత ప్రభుత్వంలో చోటుచేసుకున్నాయని ఆరోపణలు ఉన్న పలు అంశాలపై చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపక్షంలో ఉండగా, అప్పటి ప్రభుత్వం ఆయనపై ఫైబర్ నెట్ స్కాంకు పాల్పడ్డారని కేసు నమోదు చేసింది. అయితే ఈ కేసుకు తగిన ఆధారాలు లేవని పోలీసులు దాఖలు చేసిన చార్జిషీటును కోర్టు కొట్టివేసింది. దీనిపై ఓ పత్రిక కథనాలు ప్రచురిస్తే చైర్మన్గా తన వాణి సమర్థంగా వినిపించారు జీవీ రెడ్డి. అంతేకాకుండా అప్పటి ఫైబర్ నెట్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్లే తప్పుడు కేసు నమోదు చేశారని, వారిపై తిరిగి సీఐడీ కేసు నమోదు చేయాలని కోరుతూ అధినేత మన్ననలు అందుకుంటున్నారు. దాదాపు దివాళా అంచుకు చేరిన ఫైబర్ నెట్ ను తిరిగి నిలబెట్టడంలో ఒక ప్రణాళిక ప్రకారం నడుచుకుంటున్నారు జీవీ రెడ్డి. ముందుగా అడ్డగోలు నియామకాల ద్వారా సంస్థలో చేరిన ఉద్యోగులను ఏరిపారేశారు. ఎలాంటి నియామక పత్రాలు లేకుండా ఉద్యోగాల్లో చేరిన దాదాపు 600 మందిని ఒకేసారి తొలగించి స్పీడ్ చూపించారు. కూటమి ప్రభుత్వంలో 79 మంది చైర్మన్లు ఉండగా, ఎవరూ కూడా జీవీ రెడ్డిలా ఇంత వేగంగా, స్వతంత్రంగా వ్యవహరించలేకపోతున్నారని ఆ పార్టీలో వినిపిస్తోంది. ఒకవైపు సంస్థలో ఉద్యోగులను తొలగించి ఆర్థికభారం తగ్గించుకోవడంతోపాటు గత ప్రభుత్వంలో అధిక మొత్తం వసూలు చేసిన వ్యూహం సినిమా నిర్మాతల నుంచి తిరిగి ఆ డబ్బు వసూలు చేయడానికి నోటీసులు జారీ చేయడం వరకు జీవీ రెడ్డి దూకుడుగా వ్యవహరిస్తున్నారు. అదేవిధంగా కార్పొరేషన్లో తన ముద్ర స్పష్టంగా ఉండేలా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం ఫైబర్ నెట్ అందిస్తున్న ప్లాన్ రివైజ్ చేయడంతోపాటు, దేవాలయాలకు ఉచితంగా కనెక్షన్లు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఇలా మూలకు చేరిన ఫైబర్ నెట్ సంస్థకు జీవం పోయడంతోపాటు వ్యక్తిగతంగా తన సమర్థత చాటుకుంటున్న జీవీ రెడ్డి.. ఒకేఒక్కడుగా నిలుస్తున్నాడు. అధినేత చంద్రబాబు ఆశీస్సులతో ఆయన రాజకీయ లక్ష్యాలను నెరవేర్చడంతోపాటు సంస్థ అభివృద్ధికి పాటుపడుతున్నారని అభినందనలు అందుకుంటున్నారు.

## బడ్జెట్ భేటీ !

నదుల అను సంధానానికి సంబంధించిన ప్రాజెక్టులకు కూడా నిధులు కేటాయించే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గోదావరి, కృష్ణ, పెన్నా నదులను కలుపుతూ.. కర్నూలు జిల్లా బనకచర్ల వద్ద ప్రాజెక్టును కట్టాలని నిర్ణయించింది. దీనికి కేంద్రం నుంచి సాయం అవసరం. 6500 కోట్ల రూపాయల వరకు ఈ ప్రాజెక్టుకు ఖర్చు చేయాల్సి ఉంది. దీంతో సీఎం చంద్రబాబు నేరుగా కేంద్రానికి లేఖ రాయడంతోపాటు.. ఇటీవల దావోస్ నుంచి నేరుగా ఢిల్లీ వెళ్లి.. ఈ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని కోరారు. ఇక, రాష్ట్రంలో చేపట్టబోయే.. బుడమేరు శాస్వత పరిష్కారం, అమరావతి రింగు రోడ్డు పరిధిలో కేంద్ర ప్రభుత్వ పరిశ్రమలు.. వంటివాటిని కూడా చంద్రబాబు ప్రస్తావించారు. అంటే.. ఇప్పటి వరకు ఉన్న పోలవరం, అమరావతి నిధులు మాత్రమే కాకుండా.. ఇవన్నీ ప్రత్యేక ప్రాజెక్టులు. దీంతో చంద్రబాబు విజన్ కేంద్ర బడ్జెట్‌లో కనిపిస్తుందన్న కూటమి ఎంపీలు చెబుతున్న మాట. మరి ఏం జరుగుతుందో చూడాలి.

**చంద్రబాబు దూకుడుకు ఇలా బ్రేక్ :** ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడు మాసాలు అయింది. ప్రతి రోజూ.. చాలా ఇంపార్టెంట్‌గా సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారు. నిమిషం సమయాన్ని కూడా వృథా చేయకుండా ఆయన ముందుకు సాగుతున్నారు. సమీక్షలు, సంప్రదింపులు, నిర్ణయాలు, పర్యటనలు, అధికారులను ఉరుకులు పరుగులు పెట్టించడం.. పనులు చేయించడం ఇలా.. చంద్రబాబు పాలనా కాలంలో ప్రభుత్వం పరుగులు పెడుతోంది. ఇవన్నీ ఒక ఎత్తయితే.. జిల్లాల్లో తమ్ముళ్ల పనితీరును కూడా ఆయన ఎప్పటికప్పుడు గమనిస్తున్నారు. ఇక, అధికారులతోనూ జిల్లాల సమీక్షలు చేస్తున్నారు. పలు కొత్త కార్యక్రమాలకు కూడా శ్రీకారం చుడుతున్నారు. ఇలా.. వడివడిగా సాగుతున్న చంద్రబాబు దూకుడుకు ఇప్పుడు చిన్నపాటి బ్రేక్ పడింది. తాజాగా వచ్చిన ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌తో దాదాపు ఏపీలోని సగం జిల్లాలు ప్రభావితం అవుతున్నాయి. ఉత్తరాంధ్రలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం జిల్లాల్లో ప్రభుత్వం తరఫున ఏ కార్యక్రమాన్నీ చేపట్టడానికి వీలు లేకుండా పోయింది. ఇక, గుంటూరు-కృష్ణా జిల్లాలు, పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నాయి. దీంతో ఆయా జిల్లాల్లోనూ కోడ్ అమల్లోకి వచ్చేసింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తరఫున ఎలాంటి అధికారిక కార్యక్రమం కూడా చేపట్టేందుకు అవకాశం లేకుండా పోయింది. నిజానికి వచ్చే నెలలో పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని చంద్రబాబు నిర్ణయించుకున్నారు. వీటికి ఏర్పాట్లు కూడా చేసుకున్నారు. కానీ, ఇంతలోనే షెడ్యూల్ రావడంతో ఆయన తన పర్యటనలను వాయిదా వేసుకునే పరిస్థితి వచ్చింది. ఇక, ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల కానుంది. 10వ తేదీ వరకు నామినేషన్లు తీసుకుంటారు. మరో రెండు రోజులు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుంది. ఫిబ్రవరి 27న ఎన్నికల పోలింగ్ జరగనుంది. అది పూర్తయి.. ఫలితం వచ్చే వరకు కూడా ఎన్నికల కోడ్ అమల్లో ఉండనుంది. అప్పటి వరకు చంద్రబాబు దూకుడుకు తాత్కాలికబ్రేక్ పడినట్టేనని తెలుస్తోంది.

## కొత్త ఆర్థిక సంవత్సరం ?

లాంటి దేశాలలో పగలు కాలం పెరుగుతుంది. అలాగే పూర్వకాలంలో అయితే పని గంటలు బాగా పెరుగుతూ వచ్చేవి. దాంతో ఆదాయం కూడా పెరుగుతుంది కాబట్టి దానికి కొలమానంగా తీసుకుని అన్ని లెక్కలూ బేరీజు వేసుకుని కొత్త ఆర్థిక సంవత్సరంలో ప్రణాళిలను తయారు చేయడం ఒక ఆనవాయితీగా ఉందని కూడా చెబుతారు. అయితే బీజేపీ ఎపుడూ తనదైన విధానాలతో ముందుకు సాగుతూ ఉంటుంది అన్నది తెలిసిందే. ఒక దేశం ఒక ఎన్నిక ఒకే రేషన్ ఇలా అనేక నిర్ణయాల మీద భారీ కసరత్తు చేస్తున్న బీజేపీ ఇపుడు కొత్త ఆర్థిక సంవత్సరం విషయంలో కూడా కొత్త నిర్ణయం తీసుకోవాలని అనుకుంటోంది అంటున్నారు. దాని ప్రకారం ప్రతీ ఏటా జనవరి 1తో కొత్త ఆర్థిక సంవత్సరం మొదలెట్టి డిసెంబర్ 31తో దానికి ముగించేలా పూర్తి స్థాయిలో మార్పులు తీసుకుని రావాలని అనుకుంటోంది. ఇలా ఎందుకు అంటే దానికి బీజేపీ కారణాలు చాలానే ఉన్నాయి. తమ మార్క్ పాలన మీద ప్రభుత్వం మీద ఉండాలని అది చరిత్రలో నిలిచేలా ఉండాలని బీజేపీ ఎపుడూ ఆలోచిస్తూ ఉంటుంది. అంతే కాదు ఈ రోజు ప్రపంచం ఒక కుగ్రామంగా మారింది. పైగా ప్రతీ దేశం పోటీతో పరుగులు తీస్తూ భారీ ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ఏ నిర్ణయం అయినా సకాలంలో తీసుకోకపోతే వెనకబడిపోయే ప్రమాదం ఉంది. అదే సమయంలో ఆ లేట్ మరొకరికి చాన్స్ ఇచ్చేదిగా ఉంటోంది. ఇక ప్రపంచలో చూస్తే అనేక దేశాలు జనవరి 1 నుంచి డిసెంబర్ 31 దాకా కొత్త ఆర్థిక సంవత్సరం అన్న దానినే అనుసరిస్తున్నారు. భారత్ లో మాత్రమే ఏప్రిల్ లో కొత్త ఆర్థిక సంవత్సరం మొదలవుతోంది. దీని వల్ల కూడా కేంద్ర ప్రభుత్వం ఈ కొత్త ఆలోచన చేస్తోంది అని అంటున్నారు. ఇంకో వైపు చూస్తే ఈ ఆలోచన బీజేపీకి ఈనాటిది కాదు, గతంలోనూ ఈ తరహా ప్రతిపాదనలు బీజేపీ చేస్తుందని ప్రచారం పెద్ద ఎత్తున సాగింది. కానీ చివరికి ఏమీ సాగలేదు. అయితే ఇపుడు బీజేపీ ఈ వినూత్న ఆలోచనను ముందుకు తీసుకుని రావాలని అనుకుంటోంది అని చెబుతున్నారు. ఇక బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఫిబ్రవరి 1న పార్లమెంట్ లో బడ్జెట్ ని ప్రవేశపెడుతోంది. ఆ బడ్జెట్ లోనే దీని మీద ఒక నిర్ణయం తీసుకుని ప్రకటించే అవకాశాలు మెండుగా ఉనాయని అంటున్నారు. అయితే ఈ విధంగా ఆర్థిక సంవత్సరాన్ని మూడు నెలల ముందుకు తీసుకుని వస్తూ కీలక మార్పులు చేస్తే అది పన్నులు చెల్లించే వారికి కానీ వ్యాపార వర్గాలకు కానీ ఇబ్బందిగా మారుతుంది అన్న మాట ఉంది. ఎందుకంటే వారు అంతా దశాబ్దాలుగా ఒక ప్రణాళిక ప్రకారం అంతా చేసుకుంటూ వస్తున్నారు. ఇపుడు ఈ విధంగా అయితే సర్దుబాట్లు చేసుకోవడం కష్టం అవుతుందని అంటున్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం తలచుకుంటే అమలు చేస్తుంది కాబట్టి దానికి అనుగుణంగా ఎవరైనా తమ ప్రణాళికలను మార్చుకోవాల్సిందే అని అంటున్నారు. ఇపుడు దానిని మార్చాలని బీజేపీ చూస్తోంది అన్న ప్రచారంలో వాస్తవం ఎంత అన్నది బడ్జెట్ లో తెలుస్తుందని అంటున్నారు.

## ఒక రోజు-మూడు ఘటనలు

దూకుడుతో మొదటికే మోసం జరుగుతోందన్న వాదన వినిపిస్తోంది. తాజాగా బుధవారం ఒక్కరోజే రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ, జనసేన పార్టీల్లో మూడు కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఆయా పార్టీల నేతలు వ్యవహరించిన తీరు వివాదాస్పదం.. చర్చనీయాంశం కూడా అయింది. 1) జనసేన పార్టీ కీలక నేత, ఎమ్మెల్యే.. ఒకరు సచివాలయ సెక్రటరీపైనే నిప్పులు చెరిగారు. నీ అంతు చూస్తా.. నా మాటే వినవా? అంటూ.. మీడియా ముందే.. తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీంతో సదసు సెక్రటరీ సెలవుపై వెళ్లిపోయారు. 2) టీడీపీ నేత, మంత్రి కొల్లు రవీంద్రను గతంలో పోలీసు స్టేషన్‌కు పదే పదే పిలిచి.. అక్రమ కేసులు బనాయించారని ఆ పార్టీ నేతలు చెప్పే మాజీ ఎస్పీ రవీంద్రనాథ్‌బాబును.. అదే కొల్లు రవీంద్ర పాల్గొనే కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితుడిగా పిలిచారు. దీంతో అవాక్కయిన మంత్రి.. విజయవాడ పరిసరాలకు వచ్చాక.. విషయం తెలుసుకుని వెనుదిరిగారు. దీనిపై ఆయన అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. తమను వేధించిన అధికారులకు ఇంతలా సత్కారం చేస్తోంది.. సొంత పార్టీ నేతలేనని తెలుసుకుని మంత్రి ఆవేదన చెందారు. 3) గుమ్మనూరు జయరాం వ్యవహారం. తన కుటుంబంపై తప్పుడు వార్తలు రాస్తే రైలు పట్టాలపై పడుకోబె డతానంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా దుమారం రేపాయి. దీనిపై పార్టీ అధిష్టానం.. స్పం దించి వివరణ కోరి సరిపుచ్చింది. కానీ.. ఇలా చూస్తూ ఊరుకుంటే.. ఉదాసీనంగా వ్యవహరిస్తే.. నాయకు లు మరింత రెచ్చిపోవడం ఖాయమని సొంత పార్టీల్లోనూ అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో టీడీపీ, జనసేనలు నేతలపై కొరడా ఝుళిపించాల్సిందేనని సీనియర్లు చెబుతున్నారు.

## వార్ వన్ సైడే!

కూడా ఈ ఎన్నికలపై ఫోకస్ చేశారంటే కూటమి ఈ ఎన్నికను ఎంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందో అర్థమవుతోంది. ఈ పరిస్థితుల్లో కూటమి అభ్యర్థులను తట్టుకోవడం మిగిలిన వారికి సాధ్యమేనా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల జోరుతో ఈ ఎన్నికల్లోనూ విక్టరీ సాధిస్తామని.. వార్ వన్ సైడేనని అధికార కూటమి ధీమా వ్యక్తం చేస్తోంది. రాష్ట్రంలో రెండు పట్టభద్ర ఎమ్మెల్సీలకు ఫిబ్రవరి 27న ఎన్నికల జరగనుంది. ఇందుకోసం ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ విడుదల చేస్తారు. మిగిలిన ఎన్నికలకు పట్టభద్ర ఎమ్మెల్సీలకు చాలా తేడా ఉంటుంది. ఈ ఎన్నికల్లో అభ్యర్థలను ప్రాధాన్యక్రమంలో ఎన్నుకోవాల్సివుంటుంది. ప్రాధాన్యత ఓట్లలో ఎవరికి ఎక్కువ వస్తే వారే విజేతలుగా గెలుస్తారు. 2004లో శాసనమండలి ఏర్పడిన తొలి నాళ్లలో మండలి ఎన్నికలను ప్రధాన రాజకీయ పక్షాలు పెద్దగా పట్టించుకునేవి కావు. కేవలం వామపక్షాలు, ఇండిపెండింట్లే ఎక్కువగా పోటీ చేసి గెలిచేవారు. ప్రధాన పార్టీలు కేవలం గవర్నర్ కోటాతోపాటు స్థానిక సంస్థలు, ఎమ్మెల్యేల కోటా సీట్లపైనే దృష్టి పెట్టేవి. అయితే గత ప్రభుత్వంలో ఈ సీన్ మారింది. అధికార, ప్రతిపక్ష పార్టీలు పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికలను సాధారణ ఎన్నికల రేంజ్ లో చూడటం మొదలుపెట్టాయి. దీంతో ఈ ఎన్నికకు ప్రాధాన్యం పెరిగిపోయింది. 2023లో రాష్ట్రంలో జరిగిన మూడు పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ గెలిచింది. అదే అప్పటి వైసీపీ ప్రభుత్వానికి డేంజర్ బెల్ మోగించింది. క్యాడరులో జోష్ నింపిన ఈ ఎన్నిక అసెంబ్లీ పోరులో జైత్రయాత్రగా మారింది. ఈ పరిస్థితుల్లో అధికారంలోకి వచ్చిన వెంటనే గుంటూరు-క్రిష్ణా, గోదావరి జిల్లాల్లోని రెండు పట్టభద్ర ఎమ్మెల్సీలపైనా సీఎం చంద్రబాబు ఫోకస్ చేశారు. వాస్తానికి ఈ రెండు స్థానాల్లో ప్రస్తుతం పీడీఎఫ్ నేతలే ఎమ్మెల్సీలుగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఈ రెండు నియోజకవర్గాల పరిధిలో భారీగా ఓటర్ల నమోదు చేశారు. గతంలో రెండు చోట్ల లక్ష 50 నుంచి రెండు లక్షల ఓటర్లు మాత్రమే ఉండగా, ఇప్పుడు మూడు నుంచి మూడున్నర లక్షల మంది ఓటర్లు నమోదయ్యారు. గతంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు మాత్రమే పట్టభద్ర ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదయ్యేవారు కానీ, ఇప్పుడు డిగ్రీ చేసిన వారంతా ఓటర్లుగా తమపేరు నమోదు చేసుకోవడంతోపాటు టీడీపీ సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో ఓటర్లుగా చేరారు. దీంతో వచ్చే ఎన్నిక ఏకపక్షంగా మారే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గత ప్రభుత్వంలో వైసీపీ కూడా తమ అభ్యర్థులను నిలిపినా, అప్పట్లో ప్రభుత్వ వ్యతిరేకత వల్ల టీడీపీ హవా కొనసాగింది. ఇప్పుడు వైసీపీ పోటీ చేసే పరిస్థితి లేకపోవడం, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కేవలం ఏడు నెలలు మాత్రమే అవ్వడంతో టీడీపీ కూటమికి ఎదురే ఉండదని అంటున్నారు. ప్రస్తుతానికి టీడీపీ కూటమి అభ్యర్థులుగా గోదావరి జిల్లాల పట్టభద్రుల స్థానానికి పేరాబత్తుల రాజశేఖర్, క్రిష్ణా-గుంటూరు జిల్లాల అభ్యర్థిగా మాజీ మంత్రి ఆలపాటి రాజా పోటీ చేస్తున్నారు. వీరితో పలువురు ఇండిపెండెంట్లు, వామపక్షాల నేతలు పోటీకి సై అంటున్నారు. అయితే అధికార పక్షాన్ని ఢీకొట్టే స్థితిలో లేకపోవడంతో వార్ వన్ సైడ్ అవుతుందా? లేక అధికార పక్ష ఓటర్లు అంతా ఎవరైనా అభ్యర్థికి మద్దతుగా నిలుస్తారా? అన్నది చూడాల్సివుంది. ఏదిఏమైనా రెండు నియోజకవర్గాల్లో ప్రస్తుతం రాజకీయం ఆసక్తికరంగా మారింది.

## టార్గెట్ వైఎస్ జగన్

ఇదే తరహాలో ఆలోచనలో ఉన్నారు. ప్లనరీ వేదికగా తన మిషన్ -2029 ప్రకటించనున్నారు. ఇక, చంద్రబాబు ఈ ఇద్దరితో కలిసి ఉంటూనే..తన రూటులో తాను వెళు న్నారు. ఇక, బీజేపీ ఏపీలో అమలు చేస్తున్న కొత్త ప్లాన్ ఇప్పుడు ఆసక్తి కరంగా మారుతోంది. బీజేపీ కొత్త లెక్కలు ఏపీలో బలం పెంచుకునేందుకు బీజేపీ కొత్త వ్యూహాలు సిద్ధం చేసింది. కూటమి పార్టీలతో ఉంటూ నే తమ పార్టీలోకి కీలక నేతలను నేర్చుకునేలా ప్లాన్ అమలు చేస్తోంది. అందులో భాగంగా వైసీపీ నుంచి వస్తున్న నేతల చేరికల పైన అభ్యంతరాలు ఉన్నా.. పట్టించుకోవటం లేదు. వైసీపీ రాజ్యసభ సభ్యులతో టచ్ లోకి వెళ్లింది. రాజీనామా చేసేందుకు ఎవరైనా ముందుకు వస్తే వారిని తమ పార్టీలో చేర్చుకునేలా మిత్రపక్షాలకు తేల్చి చెప్పింది. ఇదే సమయంలో ఏపీలో పార్టీకి కొత్త అధ్యక్షుడి నియామకం పైన కసరత్తు చేస్తోంది. చిరంజీవి - కిరణ్ ఏపీలో బీజేపీ అధ్యక్షుడిగా రెడ్డి సామాజిక వర్గానికి ఇవ్వాలని బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఏపీ లో సామాజిక సమీకరణాలను పరిగణలోకి తీసుకొని రాయలసీమ ప్రాంతం నుంచి రెడ్డి నేతకు పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తారని సమాచారం. అదే సమయంలో చిరంజీవికి బీజేపీ భారీ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. దీని పైన మెగాస్టార్ తన నిర్ణయం చెప్పాల్సి ఉంది. చిరంజీవి అంగీకరిస్తే కీలక బాధ్యతలు అప్పగించేందుకు బీజేపీ సిద్ధం అయినట్లుగా సమాచారం. మాజీ సీఎం కిరణ్ కు పార్టీ ఏపీ అధ్యక్ష బాధ్యతలు లేదా రాజ్యసభకు పంపేలా కసరత్తు చేస్తున్నట్లు చెబుతున్నారు. ఈ ఇద్దరి విషయంలో బీజేపీ ఆలోచనలతో రాష్ట్రంలో 2010 సమీకరణాలు తెర మీదకు వస్తున్నాయి. 2010 సీన్ రిపీట్ జగన్ కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చిన సమయంలో నాడు కాంగ్రెస్ అధినాయకత్వం చిరంజీవి ని కేంద్ర మంత్రిని చేసింది. కిరణ్ కుమార్ రెడ్డిని సీఎం చేసింది. జగన్ కారణంగా తమ పార్టీకి నష్టం లేకుండా.. ఈ ఇద్దరికీ బాధ్యతలు అప్పగించింది. కానీ, జగన్ జైలులో ఉన్న సమయంలో జరిగిన ఉప ఎన్నికల్లో ఈ ఇద్దరూ వైసీపీ గెలుపును అడ్డుకోలేక పోయారు. 2014 ఎన్నికల్లో ఒక్క సీటు కూడా కాంగ్రెస్ గెలుచుకోలేదు. ఇక, ఇప్పుడు బీజేపీ తిరిగి అదే ఇద్దరితో ఏపీలో రాజకీయం చేసేందుకు సిద్ధం అవుతున్నట్లు ప్రచారం సాగుతోంది. 2029 ఎన్నికలే లక్ష్యంగా బీజేపీ కొత్త అడుగులు వేస్తోంది. దీంతో.. ఏపీలో రానున్న రోజుల్లో చోటు చేసుకునే రాజకీయం పైన మరింత ఉత్కంఠ పెరుగుతోంది.

## జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాలయ్య ?

ఆయనకు తాజాగా పద్మభూషణ్ అవార్డు లభించింది. ఈ నేపథ్యంలో ఆయనకు రాజకీయంగా మరింత కలసి వచ్చేలా ఉంది అని అంటున్నారు.తెలుగుదేశం పార్టీ తన కార్యవర్గాన్ని పూర్తిగా మార్పులు చేర్పులు చేస్తుంది అని అంటున్నారు. అందులో భాగంగా పొలిట్ బ్యూరో నుంచి జాతీయ కార్యవర్గం దాకా ఎన్నో కీలక సంచలన నిర్ణయాలు ఉంటాయని అంటున్నారు. వాటిలో ఒకటిగా వినిపిస్తున్న ప్రచారం అయితే బాలయ్యను జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తారు అని. బాలయ్య పొలిట్ బ్యూరో మెంబర్ గా చాలా కాలం నుంచి ఉన్నారు. ఈసారి ఆయనను నేషనల్ జనరల్ సెక్రటరీగా చేసి పార్టీలో మరింత కీలకం చేస్తారు అని అంటున్నారు. బాలయ్య సినీ గ్లామర్ బాగా పెరిగిన నేపథ్యంలో ఆయన సేవలను రెండు తెలుగు రాష్ట్రాలలో ఉపయోగించుకోవాలన్న ఉద్దేశ్యంతోనే ఈ నిర్ణయం అని అంటున్నారు. ఇక తన తండ్రి ఎన్టీఆర్ స్థాపించిన టీడీపీలో బాలయ్య తాను ఈ రోజు దాకా ముఖ్య పాత్రని పోషిస్తూ వస్తున్నారు. ఆయన 1984 నుంచి ఎన్నికల ప్రచారంలో తుచ తప్పకుండా పాల్గొంటూ వస్తున్నారు. అంతే కాదు పార్టీకి విధేయుడిగా ఉంటున్నారు. పదవుల విషయంలోనూ ఆయన ఏ రోజూ కోరినది లేదు అని అంటున్నారు. ఆయన తనకు అప్పగించిన బాధ్యతలను పూర్తి స్థాయిలో నెరవేరుస్తూ వస్తున్నారు అని గుర్తు చేస్తున్నారు. ఈ క్రమంలో బాలయ్యకు పార్టీలో బరువైన బాధ్యతలు అప్పగించడం ద్వారా రాయలసీమ రీజియన్ లో టీడీపీని మరింతగా పటిష్టం చేయాలని భావిస్తున్నారని అంటున్నారు అలాగే తెలంగాణాలో కూడా టీడీపీ గట్టిపడాలని చూస్తోంది. బీఆర్ఎస్ ఓటమి తరువాత విపక్షం వైపు పొలిటికల్ స్పేస్ ఉందని దానిని తాము ఎంతో కొంత తీసుకోవాలని టీడీపీ చూస్తోంది అని అంటున్నారు. దాంతో బాలయ్య సేవలను అక్కడా ఇక్కడా ఉపయోగించుకోవాలని అనుకుంటున్నారు అన్నదే చర్చగా ఉంది. అదే సమయంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఇప్పటికి మూడు సార్లు చేసిన నారా లోకేష్ తాను ఆ బాధ్యతల నుంచి తప్పుకుంటాను అని చెప్పి ఉన్నారు. ఆయనను టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమిస్తారు అన్నది కూడా ప్రచారంలో ఉన్న మాట. అంతే కాకుండా ఇటు జాతీయ కార్యవర్గంలోనూ అటు పొలిట్ బ్యూరోలోనూ కొత్త ముఖాలు ఎన్నో కనిపిస్తాయని చెబుతున్నారు మొత్తానికి ఈ ఏడాది మహానాడుని ఘనంగా నిర్వహించడానికి టీడీపీ ఇప్పటి నుంచే సమాయత్తం అవుతోంది. దాంతో మహానాడులో పార్టీలో కీలక మార్పుల గురించి ప్రకటించే అవకాశాలు మెండుగా ఉన్నాయని అంటున్నారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...





కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శుక్రవారం/ జనవరి/31/2025




www.viswamvoice.com

### హెల్మెట్ ధరించడం భారం కాదు

# అది మనందరి బాధ్యత

*రహదారి భద్రత మాసోత్సవాలు ఉత్సవాలు -2025*

*హెల్మెట్ అవగాహన ర్యాలీ, మానవహారం నిర్వహణ*

*జిల్లా పోలీసు, రవాణా శాఖ సంయుక్తంగా హెల్మెట్ పై అవగాహన ర్యాలీ*

*బండి నడిపే వారితో పాటు వెనక కూర్చున్న వారు కూడా తప్పకుండా హెల్మెట్ ధరించాలి*

*ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ విధిగా పాటించి, వారి గమ్యాలకు సురక్షితంగా చేరుకోవాలి*

*అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) మురళీకృష్ణ,డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ సురేష్*





**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు వారు మరియు జిల్లా రవాణా శాఖ వారు సంయుక్తంగా సుమారు 200 మంది జిల్లా మహిళా పోలీస్ అధికారులు,సిబ్బంది, జిల్లా రవాణా శాఖ మహిళా అధికారులు, సిబ్బంది, మహిళా రక్షక్ టీంలు,డబ్ల్యూ ఎం ఎస్ కే, జి.ఎం.ఎస్.కే లతో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)ఎం మురళీకృష్ణ, డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ ఆర్. సురేష్ విరి ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి జె.ఎన్.రోడ్,రామాలయం సెంటర్,ముగ్గుపేట సెంటర్, ఆజాద్ చౌక్,దేవి చౌక్, కంబాల చెరువు మీదగా చిరంజీవి బస్టాండ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించి,అనంతరం చిరంజీవి బస్టాండ్ వద్ద మానవహారం నిర్వహించారు.అక్కడ నుంచి బయలుదేరి హైటెక్ బస్టాండ్, వై జంక్షన్, సెంట్రల్ జైల్ రోడ్డు, లాలాచెరువు మీదగా జిల్లా పోలీస్ కార్యాలయం వరకు అవగాహన ర్యాలీ మిగించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం భారం కాదని, అది మనందరి బాధ్యత అని అన్నారు. బండి నడిపే వారితో పాటు వెనక కూర్చున్న వారు కూడా తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండాలని, విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించి వారి గమ్య స్థానాలకు సురక్షితంగా చేరుకోవాలని సూచించారు. ఈ అవగాహన ర్యాలీ, మానవహారం కార్యక్రమాలలో అడిషనల్ ఎస్పీ( అడ్మిన్), డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్లతో పాటు డి.ఎస్.పి( ఎస్ బి) బి. రామకృష్ణ, ఇన్స్పెక్టర్ (ఎస్ బి) ఏ. శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్ ట్రాఫిక్-1 నబి,ఇన్స్పెక్టర్ ట్రాఫిక్-2 సిహెచ్. సూరిబాబు, ఇన్స్పెక్టర్( మహిళా పిఎస్) కే. మంగాదేవి, ఇతర ఆర్టీవో అధికారులు, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



### ఎమ్మెల్యే వేగుళ్ళ

# పరామర్శలు

**మండపేట టౌన్, విశ్వం వాయిస్ :** మండపేట పట్టణం, మండపేట మండలం, కపిలేశ్వరపురం మండలలలో ఇటీవల మరణించిన పలువురి కుటుంబ సభ్యులను గురువారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్,శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు పరామర్శించారు. ఇటీవల మరణించిన మండపేట పట్టణం 4వ వార్డు కోడూరి లక్ష్మి, 17వ వార్డులో రిమ్మలపూడి తులసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండపేట మండలం, పాలతోడు గ్రామంలో ఉప్పులూరి సోమరాజు, అప్పసాని లక్ష్మికాంతం, ఏడిద సీతానగరం గ్రామంలో నంబూరి సూర్యకాంతం, ఏడిద గ్రామంలో హరిదాసుల లక్ష్మి, అవ్వారు వీరవెంకట సత్యనారాయణమూర్తి,యరమాటి సంఘా రావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. కపిలేశ్వరపురం మండలం,వడ్లమూరు గ్రామంలో గుణ్ణం పద్మావతి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. ఈ పరామర్శలలో ఎమ్మెల్యే వెంట గుండు వీరతాత రాజు, కాటా గోపి, వల్లూరి నారాయణమూర్తి, రిమ్మలపూడి చంద్రశేఖర్, పాలచర్ల రామకృష్ణచౌదరి, రిమ్మలపూడి రాజాప్రసాద్, వేగుళ్ళ రవికుమార్, పిల్లా తాతాలు, గుణ్ణం సాయిబాబ, అన్నందేవుల సూర్యచంద్రరావు, కోడి సుబ్రహ్మణ్యం, పిల్లా శ్రీను, సరాగుల అబ్బులు, పండా వీర్రాజు, తాతపూడి లాజరు, మందపల్లి శ్రీను, ఏలేటి శ్రీరామ్, అయినంపూడి నాగరాజు, మేడిద భూషణం, మోటూరి రాజుబాబు, కమ్మెళ శివనాగరాజు, పర్వతిన వీర్రాజు, కొలుపోటి సత్యనారాయణమూర్తి, మేకా జేజిబాబు, గొడవర్తి ఎర్రబ్బు, బలుసు శ్రీను, చిట్టూరి ప్రసాద్, పలివెల దానియేలు, పదం ఆనంద్, చిలుకూరి కృష్ణ, కూర్మాన శ్యామ్, గజ్జరపు కామరాజు, పుట్టా వీరేశ్వరరావు, పుట్టా వెంకన్నబాబు, మచ్చా నాగు, పాలచర్ల శిరీష్, శెట్టి రవి, తదితర్లు పాల్గొన్నారు.

### మావోయిస్టు ఏరియా

# కమిటీ సభ్యుడు అరెస్ట్

*ఎటపాక పోలీస్‌స్టేషన్‌లో పాత్రికేయుల సమావేశం*

*వివరాలు వెల్లడించిన అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్*



**ఎటపాక, విశ్వంవాయిస్ న్యూస్ :** మండల పరిధిలోని విస్సాపురం పంచాయతీ చెరువుగుంపు గ్రామశివారు అటవీ ప్రాంతంలో మావోయిస్టు కిష్టారం ఏరియా కమిటీ సభ్యుడు సోడి పోజ్జ అలియాస్ లలిత్ ను ఎటపాక పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు ఎటపాక పోలీసు స్టేషన్ లో గురువారం అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ భర్ధర్ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. చత్తీస్ ఘడ్ రాష్ట్రం సుక్మా జిల్లా గొండిగూడ గ్రామానికి చెందిన సోడి పోజ్జ అలియాస్ లలిత్ కిష్టారం మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యుడుగా పనిచేస్తూ ఎటపాక పోలీస్ సిబ్బంది , సిఆర్పిఎఫ్ పోలీసులు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహిస్తున్న క్రమంలో భద్రతా బలగాలపై మందుపాతరను పేల్చి హతమార్చాలనే ఉద్దేశ్యంతో మందుపాతర సామాగ్రి తరలిస్తుండగా భద్రతా బలగాలకు పట్టుబడ్డాడు. 10 సంవత్సరాల వయసులో పొజ్జ గొల్లపల్లి ఎల్వోఎస్ కమాండర్ కలుమ ప్రకాష్ ఆధ్వర్యంలో బాలల సంఘంలో చేరి మావోయిస్టు పార్టీలో కొనసాగుతున్నాడు. 2015లో చత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని పిడిమేల్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు , మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పుల్లో పాల్గొనగా , ఈ ఎదురు కాల్పుల్లో ఇద్దరు భద్రతా సిబ్బంది మరణించారు. 2017 , 2019లో జరిగిన ఎదురు కాల్పుల్లో పాల్గొన్నాడు. జనవరి 2019లో మూర్నర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురు కాల్పుల్లో బులెట్ గాయం అయిందని ఎస్పి తెలిపారు. 2024లో ఏరియా కమిటీ సభ్యుడిగా మావోయిస్టు పార్టీలో పదోన్నతి పొందాడని అన్నారు. పట్టుబడ్డ పోజ్జ వద్ద గ్రనేడు , మావోయిస్టు కరపత్రాలు , వెయ్యి రూపాయల నగదు పట్టుబడిందని తెలిపారు. నిషేధిత మావోయిస్టు పార్టీకి ఎవరైనా సహకరించి సంఘ విద్రోహ చర్యలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అదే విధంగా మావోయిస్టులకు సంబంధించిన సమాచారం ఏదైనా ఉంటే వెంటనే పోలీసులకు తెలియపరచాలని , మావోయిస్టులు అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో కలవాలని , లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుందని జిల్లా ఎస్పీ అమిత్ భర్ధర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఓఎస్డి (ఆపరేషన్స్) జగదీష్ ఆడహాళ్లి , సిఆర్పిఎఫ్ డి/141 బెటాలియన్ ఇన్స్పెక్టర్ చౌరాసియా , ఎటపాక సర్కిల్ ఇన్స్పెక్టర్ కన్నపరాజు , ఎస్సై అప్పలరాజు , సిబ్బంది పాల్గొన్నారు.

### మాదిగల చరిత్రను తిరగరాసిన

# కృష్ణ మాదిగ



**మొక్కవోని దీక్షతో 30 ఏళ్ల పైగా సాగిస్తున్న ఉద్యమం**

**ఎన్నో ఆటుపోట్లను తట్టుకుని ముందుకు సాగినవైనం**

**సామాజిక ఉద్యమాల్లో సైతం అలుపెరుగని పోరాటం**

**సామాన్య స్థాయి నుంచి పద్మశ్రీ దాకా ఎదిగిన కృష్ణమాదిగ**

**ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో లక్షల డప్పులు, వేల గొంతులతో మాదిగల భారీ సాంస్కృతిక మహా ప్రదర్శన**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ ప్రత్యేక కథనం:**

ఏ ఉద్యమాన్ని చేపడితే అది నెరవేరాలంటే మొక్కవోని దీక్ష అవసరం.లక్ష్య సాధనలో ఎవరితోనైనా కయ్యం పెట్టుకోవాలంటే పెట్టుకోక తప్పదు,ఎవరితోనైనా సయోధ్య కుదుర్చుకోవాలంటే కుదుర్చుకోవాల్సిందే.తాను నమ్మిన ఆశయం కోసం ఇవన్నీ చేయడం నిజంగా కత్తిమీద సామే..ఎందుకంటే ఎన్నో ఆరోపణలు, ఎన్నో విమర్శలు, మరెన్నో ఒడిదుడుకులు వస్తుంటాయి..వాటిని చిరునవ్వుతో ఛేదిస్తూ, ముందుకు సాగినపుడే అనుకున్న లక్ష్యం సిద్ధిస్తుంది..ఆవిధంగా ఎన్నో ఆటుపోట్లు తట్టుకుని మాదిగ జాతి హక్కుల సాధన కోసం కంకణం కట్టుకున్న మంద కృష్ణ మాదిగ గడిచిన ముప్పది సంవత్సరాలుగా పైగా అలుపెరుగని పోరాటం సాగిస్తూనే ఉన్నారు. చిన్న పిల్లలకు సైతం గుండె వైద్యం కోసం ఎన్నో సామాజిక పోరాటాలను కూడా తన ప్రస్థానంలో సాగిస్తూ,వాటిని సాధించిన ఘనత సొంతం చేసుకున్నారు.ఆ విధంగా పట్టు సడలకుండా పోరాట బాటను సాగిస్తూ, సామజిక ఉద్యమాలలో సైతం ధీశాలిగా నిల్చిన మంద కృష్ణ మాదిగను ప్రతిష్టాత్మక పద్మశ్రీ పురస్కారం వరించింది. చెప్పులు కొట్టుకునే స్థాయి నుంచి పద్మశ్రీ వరకు ఎదిగిన మందకృష్ణ మాదిగ జీవన ప్రస్థానంచూస్తే,ఆయన జీవనం అనేక ఉద్యమాలతో పెనవేసుకుంది.మాదిగల కోసం ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని ప్రారంభించిన ఆయన అందివచ్చిన అన్ని పోరాటాల్లో తనముద్ర వేసారు. అందులో దివ్యాంగులు, వృద్ధులు,గుండె జబ్బులతో బాధపడుతున్న చిన్నారుల కోసం సాగించిన ఉద్యమాలు వంటివి ఉన్నాయి. స్వస్థలం వరంగల్ జిల్లా హన్మకొండ దగ్గర న్యూశాయంపేటలో జన్మించిన 1965లో మందకృష్ణ మాదిగ జన్మించారు.తండ్రి కొమురయ్య, తల్లి కొమురమ్మ, భార్య జ్యోతి. వారికి ముగ్గురు సంతానం. గ్రామంలో తలెత్తిన కులపరమైన ఘర్షణకు వ్యతి రేకంగా గొంతెత్తిన మంద కృష్ణ,ఆ ఘటనలో బాధితులపక్షాన నిలిచిన నాటి పీపుల్స్ వార్ పార్టీ పట్ల ఆకర్షితుడయ్యారు.జనగామ జిల్లా ఆర్గనైజర్ గా కొంతకాలం పనిచేశారు. అందుకు గాను అరెస్టు అయ్యారు.అనంతర కాలంలో సాయుధ విప్లవ పంథాను వదిలిపెట్టేసారు. అప్పటికే జనజీవన స్రవంతిలోకి వచ్చిన ప్రముఖ కవి శివసాగర్ తో కల్సి తన పోరాటాన్ని జనంలోంచే నడిపారు. కారంచేడులో దళితులపై జరిగిన హత్యాకాండకు వ్యతిరేకంగా పురుడు పోసుకున్న దళిత మహాసభతో గొంతుకలిపారు. ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ ఫలాల విషయంలో మాదిగలకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో 13 మంది యువకులతో 1994 జూలై7న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి స్థాపించారు. ఉమ్మడి ఏపీవ్యాప్తంగా మాదిగ దండోరా ఉద్యమాన్ని క్షేత్రస్థాయి లోకి తీసుకెళ్ళడంలో కృష్ణమాదిగ సఫలమయ్యారు.ఈయన సాగించిన ఉద్యమం స్ఫూర్తితో మహారాష్ట్ర,తమిళనాడు, కర్ణాటక లో సైతం ఎస్సీ వర్గీకరణ ఉద్యమాలు బయలుదేరాయి. మందకృష్ణ తన పేరు చివర మాదిగ సామాజికవర్గం పేరును కలుపుకొని మందకృష్ణ మాదిగగా సగర్వంగా ప్రకటించుకుని, మాదిగల ఆత్మగౌరవానికి చిహ్నంగా నిలిచారు.2004లో హృద్రోగ చిన్నారుల శస్త్రచికిత్సకు సహాయసహకారాలను కూడగట్టే కార్యక్రమానికి నాంది పలికారు. గుండెజబ్బుల బారినపడిన చిన్నారులతో పెద్ద ర్యాలీ తీయడమేగాక ప్రత్యేక స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహించాలని ప్రభుత్వంపై ఒత్తిడి చేయడంతో 5వేలమందికి పైగా చిన్నారులు గుండెజబ్బుతో బాధపడుతున్నా రన్నది వెల్లడైంది.నాటి సీఎం డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథక రూపకల్పన వెనుక కృష్ణ మాదిగ ఉద్యమం కూడా ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు.2007లో మంద కృష్ణ వికలాంగుల హక్కుల పోరాట సమితిని నెలకొల్పారు. దివ్యాంగులకు ప్రతి నెలా పింఛన్లు ఇవ్వాలని,రిజర్వేషన్లను అమలు చేయాలని ఉద్యమించారు.ఫలితం గా తెలుగు రాష్ట్రాల్లో వికలాంగులకు పింఛన్ లభిస్తోంది. 2004, 2009 ఎన్నికల్లో మధిర అసెంబ్లీ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. తర్వాత వర్ధన్నపేట శాసనసభ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు.తెలంగాణ ఉద్యమంలో కూడా మందకృష్ణ తనవంతు పాత్ర పోషించారు. అదే సమయంలో ఎస్సీ వర్గీకరణ పోరును ఆపకుండా మరింత బలోపేతం చేశారు. గతేడాది ఎన్నికలప్పుడు ఎమ్మార్పీఎస్ సభకు ప్రధాని మోదీ హాజరై వర్గీకరణకు మద్దతు ప్రకటించారు.30ఏళ్ల పోరాటం ఫలితంగా సుప్రీంకోర్టు ఏడుగురు కూడిన ధర్మాసనం 6/1శాతం గత ఆగస్టులో వర్గీకరణకు అనూకులంగా తీర్పు వెలువరించింది.ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాల వారీగా చేసుకోవచ్చునని ఆతీర్పులో పేర్కొంది.దీంతో మాదిగ సోదరులంతా సంబరాలు చేసుకున్నారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ కోసం ఒక కమిటీ కూడా వేసింది. ఇదే సమయంలో కృష్ణమాదిగ చేసిన సామాజిక పోరాటాలను గుర్తించి భారత ప్రభుత్వం 76వ రిపబ్లిక్ డే సందర్భంగా పద్మశ్రీ పురస్కారానికి ఎంపిక చేయడం శుభపరిణామంగా మారింది. మాదిగ సోదరులందరికీ ఇదొక ఆనందకర వేడుక.అందుకే అన్నిచోట్లా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.అంతేకాదు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు ఇవ్వడం కోటి మంది మాదిగలకు దక్కిన గౌరవం గా భావిస్తున్నామని, ఫిబ్రవరి 7న హైదరాబాదులో లక్షల డప్పులు వేల గొంతులు కార్యక్రమాన్ని తలపెట్టామని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ ప్రకటించారు. సామాజిక ఉద్యమకారుడికి భారత ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఇవ్వడం చరిత్రలో ఇదే మొదటిసారని ఆనందం వ్యక్తంచేసారు.ఫిబ్రవరి 7నాటి కార్యక్రమం విజయవంతం చేయాలనీ పలువురు కోరుతున్నారు.





## రెండవ రోజు భావనా ఋషి ఆలయ ప్రతిష్ట పూజలు

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మండలంలోని పసలపూడి గ్రామం గోపడి తోటలో భద్రావతి సమేత భావనా ఋషి ఆలయ ప్రతిష్ట పూజలు రెండవ రోజు ఘనంగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు శతాధిక ప్రతిష్టాపనా చార్య, శ్రీ వైఖానాసగమ ప్రవర, జ్యోతిష్య పరాసర శ్రీమాన్ పెదపూడి రఘురాం అధ్యక్షతన వేద పండితులచే పుణ్యాహవా చనం, పంచగవ్యారాధన, పంచగవ్యప్రాసనం, అగ్ని మధనం, సమగ్ర పూజ, ఆదివాస హెూమం, పాయశ హెూమం, అగ్ని హెూమం, తదితర హెూమాలు జరిపి పూజలు చేశారు. అనంతరం పునః ప్రతిష్ట చేయవలసిన శ్రీ భద్రావతి సమేత భవనా ఋషి, శ్రీ గణపతి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వాళ్ల విగ్రహాలతో గ్రామోత్సవం నిర్వహించారు. శుక్రవారం ప్రత్యేక పూజలు అనంతరం ఉదయం 10. 2 నిమిషాలకు పునః ప్రతిష్ట జరుగునని అనంతరం అన్న సమారాధన కార్యక్రమం ఉందని కమిటీ సభ్యులు తెలిపారు.



## విద్యా బాల మందిర్ హైస్కూల్‌లో మహాత్మా గాంధీజీ 77 వర్ధంతి

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** డా.బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూల్ మహాత్మా గాంధీజీ 77 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కరస్పాండెంట్ అనురాధ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనురాధ మాట్లాడుతూ అహింస అనే ఆయుధంతో సూర్యదస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి భారతదేశానికి స్వాతంత్ర్యం సాదించిన మహెూన్నతుడు గాంధీజీ. దేశానికి స్వాతంత్ర్య ఫలాలను అందించిన మహనీయులు త్యాగాలు స్మరించుకుందాం. ఈరోజు మహనీయులు సంస్మరణ దినోత్సవం. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం విద్యా కమిటీ చైర్మన్ రామోజు పూర్ణచంద్ర శేఖర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్ని గాంధీజీకి నివాళులర్పించారు.



## జాతిపిత మహాత్మ గాంధీకి ఘన నివాళి




**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంగ్లేయుల పాలన నుంచి భారతదేశానికి స్వాతంత్రం సాధించేందుకు పోరాడిన స్వాతంత్ర సమరయోధులు, మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా రామచంద్రపురంలో కూటమి నాయకులు ఘన నివాళులు అర్పించారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం ఆధ్వర్యంలో గురువారం రామచంద్రపురం మండలం వేగాయమ్మపేట పంచాయతీ ఆవరణలో ఉన్న మహాత్మ జాతిపిత మోహన్ దాస్ కరంచంద్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ సత్యం,అహింస అనే అస్త్రాలను ఆయుధాలుగా చేసుకుని దేశానికి స్వాతంత్ర ఫలాలు అందేలా కృషి చేసిన మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించటం ప్రతి భారతీయుని కర్తవ్యం అని అన్నారు. దేశ స్వాతంత్రం కోసం ఎన్నో ఉద్యమాలు చేపట్టి,ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని కొనియాడారు. సత్యాగ్రహం,సహాయ నిరాకరణను ఆయుధాలుగా మలుచుకుని స్వాతంత్ర సంగ్రామాన్ని ముందుకు నడిపిన మహాత్ముడుగా కీర్తించారు. మహాత్మా గాంధీ ఆశయాలు ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని దేశ ప్రగతికి పాటుపడాలని పిలుపునిచ్చారు. సత్యమేవ జయతే అనే నినాదంతో నేటి యువత గాంధీజీ ను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు వారి సృజనాత్మక సామర్థ్యం కలిగి ఉండాలి

- సాయితేజా విద్యానికేతన్ ఎడ్యుకేషనల్ ఎక్స్ పో ప్రారంభం
- విద్యార్థులు తయారు చేసిన 350 పైగా ప్రాజెక్టులు ప్రదర్శన

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మండల కేంద్రంమైన రాయవరం స్థానిక సాయితేజా విద్యా నికేతన్‌లో గురువారం నుంచి మూడు రోజులపాటు జరిగే ఎడ్యుకేషన్ ఎక్స పోని రాయవరం మండలం ఎం.పీ.పీ నౌడు వెంకటరమణ, ఎంపీడీవో ఎన్ కీర్తి స్పందన, ఎంఈఓలు పి ఎల్ ఎన్ మూర్తి,వై సూర్య నారాయణ, ఎస్సై డి.సురేష్‌బాబు, సర్పంచులు చంద్రమల్ల రామకృష్ణ, చాట్రాతి జానకి రాంబాబు, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్, టిడిపి సీనియర్ నాయకులు ఉండవల్లి రాంబాబు, డాక్టర్లు జి.గోపి





రవితేజ, ప్రత్యూష,వి ఎస్ ఆర్ రూరల్ డిగ్రీ కాలేజీ డైరెక్టర్ ఎం.అమ్మిరెడ్డి, బ్లడ్ అండ్ ఐ డానర్స్ అధ్యక్షులు వెలగల ఫణి కృష్ణారెడ్డి మరియు పడాల కృష్ణ కమలారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ ఎడ్యుకేషనల్ ఎక్స్పో నందు బయోడైవర్సిటీ, పవర్ హబ్, మినీ మోడల్స్, అవర్ లైవిలీ హుడ్ మరియు లాంగ్వేజ్ క్లబ్ విభాగాలలో 700 మంది విద్యార్థులు తయారు చేసిన 350కు పైగా ప్రాజెక్టులను ప్రదర్శించారు. వీటిలో ముఖ్యంగా మొబైల్ యాప్ ద్వారా పనిచేసే స్మార్ట్ హెూమ్, మల్టీపర్పస్ రోడ్డు, స్మార్ట్ హెల్మెట్, ఆటోమేటిక్ రైల్వే గేట్ ,సైకిల్ వాషింగ్ మెషిన్, స్టెమ్ సెల్ టెక్నాలజీ ,మానవ పరిణామ క్రమం మరియు ప్రభావం, భగవద్గీత మొదలగు ప్రాజెక్టు లు చూపరులను ఆకర్షించాయి. వక్తలు మాట్లాడు తూ విద్యార్థులు వారి సృజనాత్మక సామర్థ్యం కలిగి ఉండాలి,విద్యార్థులు వారి ప్రతిభకు పదును పెట్టాలి అప్పుడే విద్యార్థులు మన స్కూల్‌కి మంచి పేరు తెచ్చి వారు అవుతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కర్రి. పద్మావతి అకడమిక్ డైరెక్టర్లు కర్రి. సందీప్‌రెడ్డి, భానురేఖ, ఏ ఓ పాలిమాటి సుధాకర్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ ఎడ్యుకేషనల్ ఎక్స్పోను సుమారు 500 మంది విద్యార్థులు తల్లిదండ్రులు సందర్శించి ప్రాజెక్టులు తయారు చేసిన విద్యార్థులను అభినందించారు.

## పశు వైద్య సేవలు వినియోగించుకోవాలి



**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్:** పాడి రైతులు ఉచిత పశు వైద్య సేవలు వినియోగించుకోవాలని మండల డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ నాగిరెడ్డి వెంకటరత్నం, మాజీ ఎంపీటీసీ నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, వైద్యాధికారి డాక్టర్ డి.భాను ప్రసాదరావు అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పశు సంతతి పురోభివృద్ధి కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా మండలంలోని చెముడులంకలో ఏర్పాటు చేసిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని బుధవారం వారు ప్రారంభించారు. ఇందులో భాగంగా పశువులకు నట్టల నివారణ, వ్యాధి నిరోధక టీకాలు, గర్భకోశ సంబంధిత వ్యాదులు వంటి వాటికి వైద్య పరీక్షలు పూర్తి చేశారు. అలాగే పాడి రైతులకు పశువుల ఆరోగ్య రక్షణకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కొత్తపల్లి రాంబాబు, సిరంగుల సతీష్, గుండుమల్ల రాంబాబు, అడబాల వీర్రాజు, జెఈవోలు డాక్టర్ కె.తిరుమల రాజా, వి.సూర్యనారాయణ మూర్తి, కె.విజయబాబు, విహెచ్ఏలు భవాని, రాజేష్, జాన్, తదితరులు పాల్గొన్నారు.

### మహాత్మాగాంధీకి నివాళులు అర్పించిన సర్పంచ్

**మామిడికుదురు, విశ్వం వాయిస్ న్యూస్:** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పెదపట్నం పంచాయతీలో సర్పంచ్ గుబ్బల దుర్గ ఆధ్వర్యంలో గురువారం గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొమ్ముల నందుబాబు, పంచాయతీ కార్యదర్శి జి కిరణ్, సచివాలయ ఉద్యోగులు, ఏఎన్ఎం, ఆశ వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డివైఈవో



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మండలంలోని రాయవరం మెయిన్ ప్రాథమిక పాఠశాలను జిల్లా ఉప విద్యాశాఖ అధికారి పి.రామ లక్ష్మణమూర్తి మూర్తి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల వసతులు పరిశీలించి, విద్యార్థుల హాజరు శాతాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లచ్చిరెడ్డి వెంకటరమణను ను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిశుభ్రత తదితర అంశాలపై ప్రధానోపాధ్యాయులకు తగు సూచనలను అందజేశారు. ఈ సందర్భంగా ఇటీవల కాలంలో నూతన జిల్లా ఉపవిద్యా శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన పి. రామ లక్ష్మణమూర్తిని గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్, టిడిపి సీనియర్ నాయకులు ఉండవల్లి రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నెంబర్ వన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. అప్పారావు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్వేది ఉత్సవ ఏర్పాట్లపై సమీక్ష



**సఖినేటిపల్లి, విశ్వం వాయిస్ న్యూస్:** అంతర్వేది దేవాలయ పరిసర ప్రాంతాలు, బీచు, ఫెర్రీ పాయింట్లను గురువారం కలెక్టర్ ఆర్. మహేష్‌కుమార్ పరిశీలించారు. అనంతరం కళ్యాణ వేదిక వద్ద జిల్లా స్థాయి అధికారులతో ఉత్సవ ఏర్పాట్ల పై ఆయన సమీక్షించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 4 నుండి 13 వరకు అంతర్వేది గ్రామంలోశ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి తిరు కళ్యాణ ఉత్సవాలకు విచ్చేసే యాత్రికులకు అన్ని సదుపాయాలు కల్పిస్తూ ఉత్సవాలను అధికారులు సమన్వయంతో నిర్వహించాల న్నారు. దేవాలయ ప్రాంతం బీచు బోటు పార్కింగ్ తదితర ప్రాంతాలను యాత్రి కులు సులభతరంగా గుర్తించేందుకు పంచాయ తీరాజ్ విభాగం వారు సైన్ బోర్డులు దేవాలయ ప్రాంగణం నందు లైట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దేవస్థానమునందు ప్రధాన కమాండ్ కంట్రోల్ రూమ్ బీచ్ వద్ద మినీ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 21 శాఖల సిబ్బంది 24 గంటలు పని చేస్తారన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్కు వివిధ ప్రాంతాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని కమాండ్ కంట్రోల్ రూమ్ అనుసంధానం చేస్తూ మొత్తం వ్యవస్థను పర్యవేక్షించాలన్నారు. జిల్లా రవాణా అధికారి ఉత్సవాలకు వచ్చే యాత్రికుల వాహనాలు ఓవర్ లోడ్ లేకుండా ఎప్పటికప్పుడు పరివేక్షించాలన్నారు. ఆర్‌డబ్ల్యూ ఎస్ అధికారులు 20 స్టాల్స్ ఏర్పాటు చేసి తాగునీటిని సమద్ధిగా అందించడంతో పాటుగా యాత్రికుల సౌకర్యార్థం 120 మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా పంచాయతీ అధికారి జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఎపిడి దేవ స్థాన పరిసర ప్రాంతాలలో పారిశుధ్యం వ్యవస్థను పర్యవేక్షించాలన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉత్సవాలలో ప్రసాదాలు ఆహార పదార్థాలను వర్తకులు అమ్మే ఆహార పదార్థాల కల్తీలను పర్యవేక్షించాలన్నారు. కళ్యాణ వేదిక వద్ద అమలాపురం ఆర్‌డిఓ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తారన్నారు.

## పలు చోట్ల ఉచిత పశు వైద్య శిబిరాలు

**వాడపాలెం, విశ్వం వాయిస్ న్యూస్:** జిల్లాలో పలుచోట్ల బుధవారం ఉచిత పశు వైద్యశిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారులు పశువులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం పాడి రైతులకు ఉచితంగా మందులు అందజేశారు. కొత్తపేట: వాడపాలెం గ్రామంలో బుధవారం ఉచిత పశు వైద్యశిబిరాన్ని గ్రామ ఉపసర్పంచ్ నాగ లక్ష్మీకాంతం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతు పాడిరైతులు ఉచితశిబిరాలను సద్వినియోగం చేసుకుని, పశువులకు జబ్బులు రాకుండా ముందుగా, టీకాలు వేయించుకోవాలను సూచించారు. అనంతరం గొర్రెలు, మేకల పెంపకం దార్లకు నట్టల నివారణమందులు, లివర్ టానిక్ పంపిణీ చేశారు. వానపల్లి గ్రామీణ పశువైద్యశాల వెటర్నరి లైవ్స్టాక్ ఆఫీసర్ విఎల్ఓ జి.ప్రసాద్‌రావు, పశువులను పరీక్షించి, గర్భకోశ వ్యాధులకు సంబందించి, మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో పంచాయితి సభ్యులు ఎ. ప్రసన్న కుమార్, కె.గోవిందరావు, ఎం.అయ్యప్ప, స్థానిక నాయకులు బీర.రమేష్, మందపల్లి డిహెచ్ఎ బి.రాజు తదితరులు పాల్గొన్నారు. ఆలమూరు:పాడి రైతులు ఉచిత పశు వైద్య సేవలు వినియోగించుకోవాలని మండల డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ ఛైర్మన్ నాగిరెడ్డి వెంకటరత్నం, మాజీ ఎంపిటిసి సభ్యుడు నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, వైద్యాధికారి డాక్టర్ డి.భాను ప్రసాదరావు అన్నారు. కూటమి ప్రభుత్వం పశు సంతతి పురోభివద్ధి కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా మండలంలోని చెముడులంకలో ఏర్పాటు చేసిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని బుధవారం వారు ప్రారంభించారు. ఇందులో భాగంగా పశువులకు నట్టల నివారణ, వ్యాధి నిరోధక టీకాలు, గర్భకోశ సంబంధిత వ్యాదులు వంటి వాటికి వైద్య పరీక్షలు పూర్తిచేశారు. అలాగే పాడి రైతులకు పశువుల ఆరోగ్య రక్షణకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కొత్తపల్లి రాంబాబు, సిరంగుల సతీష్, గుండుమల్ల రాంబాబు, అడబాల వీర్రాజు, జెఈవోలు డాక్టర్ కె.తిరుమల రాజా, వి.సూర్యనారాయణ మూర్తి, కె.విజయబాబు, విహెచ్ఏలు భవాని, రాజేష్, జాన్, తదితరులు పాల్గొన్నారు.



## సంతృప్తికరమైన సేవలు
# కలకాలం నిలుస్తాయి






**ముమ్మిడివరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఉద్యోగి జీవితంలో ప్రజలకు అందించిన సంతృప్తికరమైన సేవలు వారి హృదయాల్లో కలకాలం నిలుస్తాయని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం బాషా పేర్కొన్నారు. స్థాయి ఎయిమ్స్ కళాశాలలో డీఈవో కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ మడకం చామంతి, సమగ్ర శిక్షా కార్యాలయ ఆఫీస్ సబార్డినేట్ ముగ్గుళ్ల వెంకన్నలకు గురువారం ఏర్పాటు చేసిన ఉద్యోగ విరమణ వీడ్కోలు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈవో డాక్టర్ సలీం బాషా మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని, అయితే ఆ ఉద్యోగి సామాన్యులకు అందించిన సేవలే చిరకాలం నిలుస్తాయన్నారు. డీఈవో కార్యాలయ ఏడీ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సమగ్ర శిక్షా ఫైనాన్స్ అండ్ అకౌంటింగ్ అధికారి జి.ప్రవీణ్‌కుమార్, ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ బి.హనుమమంతరావు, సమగ్ర శిక్షా ఈఈ సుబ్బరాజు, సమగ్ర శిక్షా సెక్టోరల్ అధికారులు బీవీవీ సుబ్రహ్మణ్యం, పి.రాంబాబు, డాక్టర్ ఎంఏకే భీమారావు, జిల్లా సైన్స్ అధికారి జీవీఎస్ సుబ్రహ్మణ్యం, డీఈవో కార్యాలయ సూపరింటెండెంట్ భాను, ఏఎస్‌వో డి.తాతారావు, తదితరులు చామంతి, వెంకన్నలు అందించిన సేవలను ప్రశంసించారు. అనంతరం చామంతి, వెంకన్నలను దుశ్శాలువా, పూలమాలలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్షా కార్యాలయ సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, సెక్టోరల్ అధికారులు డి.రమేష్‌బాబు, ఎంవీవీ సత్యనారాయణ, ఏఎస్‌వో నారాయణ, సీనియర్ అసిస్టెంట్ వరప్రసాద్, సమగ్ర శిక్షా డీఈఈ నాగేశ్వరరావు, డీఈవో కార్యాలయ సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, ఏపీవో ఆదినారాయణ, సూర్యనారాయణ, సమగ్ర శిక్షా, డీఈవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో విద్యుత్ అంతరాయం..

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు రాయవరం సబ్ స్టేషన్ యందు మెయింటెనెన్స్ జరగనున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రత్నాలరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ మండలంలో విద్యుత్ అంతరాయం కలిగియును రాయవరం సబ్‌స్టేషన్‌లో ఉన్న 11 కెవి ఫీడర్స్ మెయింటెనెన్స్ జరుగుతున్నట్లు, విద్యుత్ అంతరాయానికి తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం కొమరిపాలెం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం పరిధిలో గ్రామాలు రాయవరం, వి.సావరం, వెదురుపాక, నదురుబాధ, లొల్ల, మహేంద్రవాడ, ఇండస్ట్రియల్ విద్యుత్ అంతరాయం కలుగుతున్నట్లు తెలిపారు.



## వైద్యానికి రూ. 5,000 విరాళమిచ్చిన ముదునూరి

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అచ్చంపేట గ్రామంలో ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్న కుండల రమణకు అతనికి పూర్తి ఆరోగ్యం చేకూరేందుకు అవసరమైన మందులు కొనుగోలు నిమిత్తం ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ సీనియర్ నేత ముదునూరి మురళీకృష్ణం రాజు రూ. 5000 నగదును ఆర్థిక సహాయాన్ని అందించారు. అచ్చంపేటలోని రమణ ఇంటికి గురువారం తన అనుచరుల బృందంతో కలిసి వెళ్ళిన మురళీ కృష్ణంరాజు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొట్టా చైతన్య, మాజీ జడ్పీటీసీ ఈగల అప్పారావు, మాజీ సర్పంచ్ పంపనబోయిన సత్యనారాయణ, ప్రత్తిపాడు సోషల్ మీడియా కో- కన్వీనర్ బర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## వేళంగి గ్రామ దేవత మారమ్మ తల్లి గుడి సందర్శించిన ఎమ్మెల్యే తనయుడు సందీప్..

**కరప, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం వేళంగి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ దేవత మారమ్మ తల్లి గుడిని స్థానిక ఎమ్మెల్యే పంతం నానాజీ కుమారుడు పంతం సందీప్ గ్రామంలో ఉన్న యంగ్ అండ్ డైనమిక్ లీడర్ గరగ జెమిని టిడిపి నాయకులు చంద్రు వెంకన్న రావు ఆలయ కమిటీ సభ్యులుతో కలిసి అమ్మ వారి ఆలయాన్ని సందర్శించి వేళంగి గ్రామంలో కూటమి ప్రభుత్వంచేసిన అభివృద్ధి పనులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో మొకాన అశోక్ కుమార్, సుబ్బారావు, దుర్గాప్రసాద్, సూరిబాబు, పండు, వెంకన్న, శివ, భాస్కర్,కూటమి నాయకులు పాల్గొన్నారు.



## 77వ మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** మహాత్మాగాంధీ 77వ వర్ధంతి సందర్భంగా ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం, ఎంఎస్ఎన్ క్యాంపస్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. కమలాకుమారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహాత్మా గాంధీ జీవిత చరిత్ర, వారి సిద్ధాంతాలు, భారత స్వాతంత్ర్య పోరాటంలో ఆయన పాత్ర గురించి విశదంగా వివరించారు. గాంధీ అహింసా మార్గం, సత్యాగ్రహ పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచాయని ఆమె పేర్కొన్నారు. బ్రిటీష్ పాలనలో గాంధీజీ నాయకత్వం వహించిన కీలక ఉద్యమాలు, ముఖ్యంగా చంపారన్ సత్యాగ్రహం, ఖిలాఫత్ ఉద్యమం, దండి యాత్రలు భారత స్వాతంత్ర్యానికి బలమైన పునాది వేసిన మహా యోధుడు అని వివరించారు. నేటి యువత గాంధీజీ ఆశయాలను అవలంబించి సమాజ సేవలో పాల్గొనాలని, సత్యం, అహింస మార్గంలో నడుస్తూ దేశ సమగ్రతకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళులు అర్పించారు. గాంధీజీ బోధనలు నేటికీ సమకాలీనమని, ప్రతి భారతీయుడు ఆయన సిద్ధాంతాలను అవలంబిస్తే దేశ ప్రగతికి దోహదం అవుతుందని అధ్యాపకులు అభిప్రాయపడ్డారు.

## అభివృద్ధికి ఆనవాళ్లు గ్రామీణ రహదారులు

**ఉంగ్రాజవరం, విశ్వం వాయిస్ న్యూస్:** గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన గ్రామీణ రహదారుల నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తొలినాళ్లలోనే రోడ్ల నిర్మాణం చేపట్టడం, అభివృద్ధికి ఆనవాలుగా కనిపిస్తుందన్నారు వెలగదుర్రు తెలుగు దేశం పార్టీ గ్రామ అధ్యక్షులు ముదునూరి రవీంద్ర రాజు అన్నారు. వెలగదుర్రు గ్రామంలోని వైయస్సార్ కాలనీలో నిర్వహిస్తున్న సిసి రోడ్ల నిర్మాణాన్ని కూటమి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 254 మీటర్ల మేర, 10 అడుగుల వెడల్పు, 11 లక్షల రూపాయల వ్యయంతో నిర్వహిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనుల పట్ల సంతృప్తి వెలిబుచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాగి పద్మావతినే పనులను స్వయంగా పరిశీలించమని వైకాపా నేత ధనిశెట్టి మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో



జేఎస్పి గ్రామ అధ్యక్షులు పిండి సీతారామయ్య, వార్డు సభ్యులు కొలికుల రాజేష్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పృద్వి తదితరులు పాల్గొన్నారు.

# సలీం మృతి మిస్టరీపై విచారణ జరిపించండి

## పెద్దాపురం డిఎస్పీకి వినతిపత్రం అందించిన కుటుంబ సభ్యులు, జర్నలిస్టులు

**పెద్దాపురం, విశ్వం వాయిస్ న్యూస్:** జర్నలిస్ట్ షేక్ సలీం మృతి మిస్టరీ పై పోలీసులు లోతుగా విచారణ చేసి తగిన న్యాయం చేయాలని కోరుతూ సలీం కుటుంబ సభ్యులు జర్నలిస్టు సంఘ నేతలు పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరి రాజుకు ఫిర్యాదు చేశారు. జనవరి 9వ తేదీన సామర్లకోట భీమేశ్వర స్వామి బ్రిడ్జి కాలువలో పడిపోయిన సలీం మృతదేహం 29వ తేదీన పాత బొంబాయి చెరువు కాలువలో మృతదేహం లభ్యం కావడం, 20 రోజులు పాటు ఆ మృతదేహం కాలువలో ఉన్నప్పటికీ కుళ్ళిపోకపోవడం, కిలోమీటర్ మేర లాకులు దాటి మృతదేహం లబ్బింగ్ కావడం వంటి అంశాలతో పాటు సలీం కాలువలో దూకేసారని చెబుతున్న ప్రత్యక్ష సాక్షి ఓ మహిళ తోపాటు మరికొందరు సలీం మృతికి కారకులు కావడం ఆయన ఆస్తిని కాల్ చేయడం వంటి అంశాలపై ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని, ఆర్టికల్ 370 రోజులు పాటు సలీం మృతదేహం గాలించకుండా పోలీసులు తాత్సారం చేయడం వంటి అంశాలను డీఎస్పీ దృష్టికి కుటుంబ సభ్యులు



జర్నలిస్టులు స్థానికులు తీసుకువచ్చారు కాబట్టి సలీం మృతిపై ఉన్న అనుమానాలను నివృత్తి చేయడంతో పాటు సలీం కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని, ఈ కేసును క్రిమినల్ స్థాయిలో విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సలీం భార్య ఈశ్వరి ఇద్దరు కుమారులు, జర్నలిస్టు సంఘ నాయకులు నవీన్ రాజ్, మున్ని, అధికార్, దళిత సంఘ నాయకులు లింగం శివ, పెద్దాపురం కౌన్సిలర్ ఎండి జిలాని, పెదపూడి మండల జర్నలిస్టులు, సలీం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## యలమర్తి రాజేశ్వరి దేవికి నివాళులర్పించిన బూరుగుపల్లి

**పెరవలి మండలం, విశ్వం వాయిస్ న్యూస్:** జయలక్ష్మి ఫర్టిలైజర్స్ అధినేత, తణుకుమాజీ ఎమ్మెల్యే వైటి రాజా తల్లి రాజేశ్వరి దేవి (97) వారి స్వగృహంలో చనిపోయారు. ఆమె మృతదేహానికి నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యులు నియోజవర్గ ఇంఛార్జి బూరుగుపల్లి శేషారావు పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. నియోజవర్గ మండల నాయకులు పలువురు పెరవలి వాటర్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ బూరుగుపల్లి శ్రీనివాస్, బూరుగుపల్లి అచ్యుత రామారావు, రాజమండ్రి పార్లమెంటు ఆర్గనైజింగ్ సెక్రటరీ బొడ్డు రామాంజనేయులు, రైతు సంఘం అధ్యక్షుడు సలాది కృష్ణమూర్తి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రవివర్మ తెదేపా మండల అధ్యక్షుడు అతికాల శ్రీను, తెలుగు యువత అధ్యక్షుడు హను మంతు సుబ్రహ్మణ్యం నియోజవర్గ ఐటీడీ అధ్యక్షుడు అబ్బిశెట్టి సత్తిరాజు తెదేపా నాయకులు పలువురు ప్రగాఢ సంతాపం తెలిపారు.

## వరిలో సల్ఫయిడ్ దుష్ప్రభావంకు నివారణ చర్యలు




**కడియం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రస్తుతం రబీ పంట కోసం తూర్పు గోదావరి జిల్లాలో రైతులు ముమ్మరంగా వరి నాట్లు వేసుకొన్నారని, ఎరువుల వేత కూడా కొనసాగుతుందని జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్, శాస్త్ర వేత్త డాక్టర్ చల్లా వెంకట నరసింహారావు అన్నారు. కడియం ఆవ ప్రాంతంలో వరిపొలాలను వ్యవసాయ అధికారులు, స్థానిక రైతులతో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు. వరిలో సల్ఫయిడ్ దుష్ప్రభావం కనిపించి, మొక్కల ఎదుగుదల లోపించడంతో చేపట్టవలసిన నీటి, ఎరువుల యాజమాన్యం గురించి రైతులకు ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సల్ఫాయిడ్ ఇంజురీ అనేది వరిలో మురుగు నీరు బయటకు పోయే సౌకర్యం లేని పొలాల్లోను, సల్ఫర్ కలిగిన ఎరువులు, ముఖ్యంగా కాంప్లెక్స్ ఎరువు వాడిన పొలాల్లో కనిపిస్తుందని తెలిపారు. దీనివల్ల వేరు, ఆపైన కొంత కాండ భాగం నల్లగా మారుతుందనీ, పొలంలో నడుస్తుంటే బుడగలు వస్తుంటాయని, వేరు భాగం వద్ద సల్ఫరు చెడు వాసన వస్తుందన్నారు. వరి చేలో నీటిని అడపాదడపా ఆరబెట్టడం, మరల స్వచ్ఛమైన నీటిని పెట్టడం చేయాలని, గంధకం కలిగిన కాంప్లెక్స్ ఎరువులను వాడకూడదన్నారు. నీటిని పూర్తిగా తీసివేసి బురద పదునులో ఎకరాకు 50 కిలోల యూరియా, 25 కిలోల మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ ను వేసి, 12 గంటల తర్వాత పలుచగా నీరు పెట్టాలన్నారు. దాళ్వా వరి తరువాత పచ్చిరొట్ట పంటలైన జీలుగ విత్తనాలు చల్లి, పంట వచ్చాక భూమిలో కలియ దున్నాలన్నారు. అలాగే వరిలో కాండం, కుళ్ళు తెగులు నివారణకు, టెబ్యూకోనాజోల్ 2 మి లీ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. అనంతరం ఎలుకల నిర్మూలన కార్యక్రమం లో భాగంగా, రైతులకు ఎలుకల మందు పొట్లాల పంపిణీ చేపట్టారు. ఈ క్షేత్ర సందర్శనలో లో జిల్లా వనరుల కేంద్రం ఎడిఎ ఎస్. జయరామ లక్ష్మి, కడియం ఏఓ ద్వారకా దేవి, ఉద్యానవన అధికారి సుధీర్ కుమార్, విఎఎ శంకర్, దుర్గబాబు , అభ్యుదయ రైతులు సత్తిరాజు, మారిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భారతజాతి చరిత్రపై గాంధీజీది చెరగని సంతకం

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** 1948 జనవరి 30 న న్యూఢిల్లీలో ప్రార్థనా సమావేశానికి భారత జాతి పిత మోహన్ దాస్ కరంచంద్ గాంధీ వెళుతుండగా ఆయన్ని హిందూ జాతీయవాది నాథూరామ్ వినాయక్ గాడ్సే తుపాకీతో కాల్చి చంపాడు. గాంధీ త్యాగానికి గుర్తుగా ఆయన వారసత్వాన్ని గౌరవిస్తూ భారత ప్రభుత్వం జనవరి 30 ని అమర వీరుల దినోత్సవంగా ప్రకటించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ఏలేశ్వరం, ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి మండలాల్లోని పలు గ్రామాల్లో గాంధీజీ వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. గాంధీజీ నేతృత్వం వహించి పోరు సలిపిన స్వాతంత్ర్య సంగ్రామం, దండి సత్యాగ్రహం, ఉప్పు సత్యాగ్రహం, గ్రామ సంపూర్ణ స్వరాజ్యం సాధన కోసం ఆయన గన్న కలలు, ఆయన నడిపిన గ్రామీణ సంపూర్ణ స్వచ్ఛతా ఉద్యమం, చివరకు ఆయన ప్రాణ త్యాగం వంటి ఆయన జీవితంలోని మహోన్నత ఘట్టాలను గుర్తు చేసుకున్నారు. ఈ క్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముదునూరి మురళీ కృష్ణంరాజు, ముదునూరి మురళీ కృష్ణంరాజు ప్రత్తిపాడు మండలం ధర్మవరంలోని తన స్వగృహంలో గాంధీజీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూల మాలలను వేసి ఘనంగా నివాళులను అర్పించారు. సత్యం, శాంతి, అహింసలే ఆయుధాలుగా చరిత్రపై చెరగని సంతకం వేసిన



జాతిపిత మహాత్మా గాంధీ భారతజాతి చారిత్రక యుగ పురుషుడని ముదునూరి మురళీకృష్ణంరాజు ప్రశంసించారు. మండల కేంద్రం శంఖవరంలోని ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు ఆర్.వీవీ.సత్యనారాయణ, శెట్టిబత్తుల శ్రీరామ రాజీవ్ కుమార్ నేతృత్వంలో గాంధీజీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే సీతయ్యమ్మపేట రూరల్ ఇండియా సెల్ఫ్ డెవలప్మెంట్ ట్రస్ట్ నిర్వహణలోని ఆర్.ఆర్. ఆస్పత్రి ప్రాంగణంలో సంస్థ చైర్మన్ నికోలస్ స్లెస్సర్ బాబు ఆధ్వర్యంలో గాంధీజీ వర్ధంతి వేడుకలను, కుష్టు వ్యాధి నివారణ అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంస్థలో వైద్యం పొంది కుష్టు వ్యాధి నుంచి విముక్తి పొందిన 30 మందికి ఎంసిఆర్ చెప్పులను, బెడ్ షీట్లును, పండ్లను, స్వీట్లును పంపిణీ చేశారు.

# ఆసుపత్రి అభివృద్ధికి కృషి




**రౌతులపూడి, విశ్వం వాయిస్ న్యూస్:** ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తానని ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ అన్నారు. బుధవారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 30 పడకల ఆసుపత్రిగా ఉన్న రౌతులపూడి ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఆసుపత్రిలో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రజలకు వైద్య సేవలందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. తొలుత ఆసుపత్రిలో నెలకున్న పలు సమస్యలను ఆసుపత్రి స్థల దాత ఆర్.నారాయణమూర్తి సోదరుడు బుల్లబ్బాయి ఎంఎల్ఎకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుజమ్మ, ఎంపిటిసి సభ్యులు సోమరౌతు రవి, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ పైల సాంబశివరావు, మాజీ ఎంపిపి ఇటంశెట్టి భాస్కర బాబు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రెడ్డి చిన్నయ్య నాయుడు, బండారు సత్యనారాయణ, ఎ.లక్ష్మి, వైద్యాధికారి జానకిదేవి, తదితరులు పాల్గొన్నారు.

## అరటి ధర ఆశాజనకం



**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆరుగాలం శ్రమించి పంటలు బాగా పండి దిగుబడి బాగా పచ్చి మంచి ధర పలికితే అంతకంటే రైతుకు ఆనందం ఉండదు. కాని వ్యాపారుల మాయాజాలంతో మంచి ధర పలికితే దిగుబడి ఉండదు, దిగుబడి ఉంటే ధర లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో చేసేదేమీ లేక అయినకాడికి అమ్ముకుని నష్టాల ఊబిలో కూరుకుపోతున్నాడు. అన్నదాత కౌలు రైతుల పరిస్థితి అయితే మరి దయనీయంగా మారుతోంది. మళ్లీ పెట్టుబడి పెట్టాలంటే అప్పు దొరక్క అవస్థలు పడి చివరకు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ప్రస్తుతం అరటి రైతుల పరిస్థితి ఇలాగే ఉంది. అరటి గెలలకు గిట్టుబాటు ధరలుమొన్నటివరకు అరటి గల 50 రూపాయలు కంటే ధర దిగజారడంతో నష్టాల ఊబిలో ఉన్న రైతులు గత వారం రోజుల నుండి ఆరు గెలలు రూ.800 నుంచి రూ.1800 వరకు ధర పలికి ధర ఆశాజనకంగా ఉండడంతో రైతులు కాస్త ఊపిరి పీల్చుకున్నారు. పెట్టుబడులు పోను మళ్లీ పంట వేయడానికి కాస్త డబ్బులు రావడంతో రైతు ఆశలు చిగురిస్తున్నాయి. నియోజకవర్గంలోని 4 మండలాల్ల రైతులు ఎక్కువగా కర్పూర అరటి రకం పంట వేయడానికి మొగ్గుచూపుతున్నారు. పంట పొలాలలో సారవంతం లేకపోయినప్పటికీ పంట దిగుబడి బాగానే వస్తుంది. దీంతో ఎక్కువగా రైతులు, కౌలు రైతులు అరటి కర్పూర రకం వేయడానికి ఆసక్తి చూపుతున్నారు. కొత్తపేట నియోజకవర్గంలోని ఆత్రేయపురం, రావులపాలెం, ఆలమూరు, కొత్తపేట మండలాలలో సుమారు 26 వేల ఎకరాల్లో రైతులు వివిధ రకాల అరటి పంటలను సాగు చేస్తున్నారు ఇటీవల కాలంలో వాతావరణం అనుకూలించడంతో మంచి దిగుబడి వచ్చింది. మంచి రేటు వస్తుందని ఆశించిన రైతులకు చివరికి కన్నీళ్లే మిగిలాయి. కౌలురైతులు రూ.60 వేల వరకూ శిస్తు కట్టారు. పంట బాగా పండడంతో గెలలను కోసి రావులపాలెం అరటి మార్కెట్ తరలించడంతో రేటు రూ.8 నుంచి రూ.18 వందల వరకు రావడంతో రైతులు కాస్త ఊరట లభించింది. అరటి గెలలను అమ్ముకునేందుకు పొలాల నుంచి రావులపాలెం మార్కెట్కు తీసుకొచ్చిన రైతులు రూ.300 ఖర్చులు పోగా రూ.500 నుంచి రూ.1000 వరకు రైతుకు మిగడంతో రైతులు ఆశలు కాస్త చిగురిస్తున్నాయి.

# శత చండీ సహిత సూర్యారాధన ప్రారంభం.. - 4న రథసప్తమి,12న పూర్ణాహుతి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కోలమూరు – కొంతమూరు మధ్యలో పెట్రోలు బంకు దగ్గర పద్మాక్షినగర్ లో వడలి కుమార్ శర్మ ఆధ్వర్యంలో నవమ వార్షిక పక్ష దీక్షా శత చండీ సహిత సూర్యారాధన గురువారం ప్రారంభమైంది. ఫిబ్రవరి 12వ తేదీ బుధవారం వరకు ప్రతిరోజూ ఉదయం 8గంటల నుంచి ప్రతిరోజూ త్రిచ, మహాసౌర,అరుణ, సూర్య నమస్కారాలు, చండీ హెూమాలు, కార్యక్రమాలు నిర్వహి స్తామని, ఉదయం 11న్నర గంటలకు సూర్య తీర్థం ఇస్తామని కుమార్ శర్మ తెలిపారు. మాఘమాసంలో సూర్యారాధన ఎంతో ముఖ్యమని, అందుకే గత 8ఏళ్లుగా నిర్వహిస్తున్న సూర్యారాధనలో భక్తులు పాల్గొని సూర్యతీర్థం స్వీకరించి, తరించారని ఆయన తెలిపారు.ఫిబ్రవరి 4వ తేదీ రథ సప్తమి సూర్య జయంతి సందర్భంగా స్వామి వారికి పంచామృతాభిషేకం, విశేష పుష్పలతో అర్చన ఉంటాయని తెలిపారు. 8,9,10 తేదీల్లో మహాలక్ష్మి ఆరాధనలో 12వ తేదీన పూర్ణాహుతి, ప్రసాద వితరణ ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి, భగవత్ అనుగ్రహం పొందాలని కుమార్ శర్మ కోరారు.

# భారత ప్రజలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు అందించిన జాతిపిత మహాత్మా గాంధీ



**- జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళి- డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి,**

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: సత్యం,అహింస బాపూజీ నమ్మిన సిద్ధాంతాలు..సహాయ నిరాకరణ, సత్యాగ్రహం వంటివి బాపూజీ పోరాట ఆయుధాలు.కుల వివక్ష, మత విద్వేషాలకు ఎదురునిలిచి, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు మన భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని ఆర్జించి పెట్టిన మన మహాత్మ గాంధీ. బాపూజీ ఆశయాలు,ఆలోచనలు ప్రపంచమంతా శాంతి, సౌభ్రాతృత్వానికి మార్గదర్శకంగా నిలిచాయి.భారత ప్రజలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు అందించిన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి,ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ మార్టిన్ లూథర్, రాజమహేంద్రవరం సిటీ ప్రెసిడెంట్ అబ్దుల్లా షరీఫ్,సిటీ వైస్ ప్రెసిడెంట్ పట్నాల శ్రీనివాస రావు,పిసిసి కార్యదర్శులు బెజవాడ రంగారావు,దేవత సుధాకర్, బత్తిన చందర్రావు తదితరులు పాల్గొన్నారు.




విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY


## ఇంటి పనివారి భద్రత, శ్రామికులుగా గుర్తించడం పట్ల

# స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సంస్థ హర్షం

**గత ఐదు సంవత్సరాలుగా ఇంటి పనివారికి అవగాహన, సేవా కార్యక్రమాలు**

**సుప్రీంతీర్పుతో స్వర్ణాంధ్ర మరొక కొత్త సేవా కార్యక్రమానికి శ్రీకారం**

**ఇంటి పనివారి అభివృద్ధికి స్వర్ణాంధ్ర కృషి చేస్తుంది - నిర్వాహకులు రాంబాబు**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఇళ్లల్లో పనిచేసే పని వారి భద్రత మరియు వారిని శ్రామికులుగా గుర్తించాలన్న సుప్రీంకోర్టు నిర్ణయం హర్షనీయమని స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సేవ నిర్వాహకులు లైన్ డాక్టర్ గుబ్బల రాంబాబు అన్నారు.గురువారం మధ్యాహ్నం స్థానిక స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సేవా సంస్థ ప్రాంగణంలో జరిగిన ఇంటిపని వారుల సమావేశంలో ఆయన మాట్లా డారు. ఈ సందర్భంగా కుటుంబ సమస్యలతోనూ, అధిక ఇబ్బందుల వల్ల పేదరికం తోను అనేకమంది మహిళలు ఇంటి పనివారుగా మారుతున్నారని వారికి కనీస హక్కులు చట్టాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారికి పని చేసే చోట భద్రత కనీస హక్కులు కల్పించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఇంటి పని వారి జీవితంలో మార్పు నిస్తుందని రాంబాబు ఆశాభావం వ్యక్తం చేశారు .గత ఐదు సంవత్సరాలుగా స్వర్ణాంధ్ర సేవా సంస్థ ఇంటి పని వారుల సమావేశాలు ఏర్పాటు చేసి వారికి వారిపని పట్ల అవగాహన కల్పించడం, యజమానులతో సత్సంబంధాలు, నమ్మకం పోగు చేసుకోవడం, ఆరోగ్య సమస్యల మీద వారికి అవగాహన కల్పిస్తున్నా మన్నారు. ఈ సందర్భంగా రాజమండ్రి నగరంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సుమారు 125 మంది ఇంటి పని వారులకు మనిషికి వంద రూపాయలు నగదు దుప్పట్లతో పాటు స్వీట్లు పంపిణీ చేశారు వారు బాధ్యతగా పనిచేయాలని ఎలాంటి సమస్య ఉన్న ఇంటి పని వారు సహాయం కోసం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సంస్థ పని చేస్తుందని రాంబాబు వారికి భరోసా కల్పించారు.ఈ కార్యక్ర మంలో స్వర్ణాంధ్ర సేవా సంస్థ మేనేజర్ హరికృష్ణ,మీరా కుమారి, గంగాధర్, ధనలక్ష్మి , కొండలరావు, దివ్య ,ప్రసాద్ ,శేఖర్ తదితరులు సహకరించారు.

## పందలపాకలో వివాహిత

# అనుమానస్పద మృతి

**పని చేసే చోటనే అనమానస్పదంగా**

**చనిపోయి ఉన్న లలితశ్వేరి మృతదేహాన్ని గుర్తింపు**

**మృతురాలు తల్లి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు**



**బిక్కవోలు,**

**విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరిజిల్లా బిక్క వోలు మండలం పందలపాక లో వివాహిత అనమానస్పద మృతి చెందింది.అనపర్తి సి.ఐ తెలిపిన వివరాలు ప్రకారం కూరుపూడి లలితశ్వేరి అనే మహిళ భర్త రాజుతో కలిసి పందలపాక గ్రామంలో వెలమపేటలో నివసిస్తున్నది. ఆమె స్దానికంగా ఉండే గండి మర్చంట్ అనే సంచుల దుకాణంలో అకౌంట్ంట్ గా పని చేస్తున్నది బుధవారం తెల్లవారు జూము నుంచి ఆమె కనబడకపోవడంతో భర్త,ఆమె తల్లి కలిసి వెతకడం ప్రారంభించారు.అయితే సుమారు 9గంటల ప్రాంతంలో ఆమె పని చేసే చోటనే అనమానస్పదంగా చనిపోయి ఉన్న లలితశ్వేరి మృతదేహాన్ని గుర్తించి పోలీసులుకు సమాచారం అందిం చినట్లు తెలియజేసారు.సి.ఐ సుమంత్, ఎస్సై రవిచంద్ర ఘటన స్దలానికి చేరుకునిదార్యాప్తు ప్రారంభించారు.డీఎస్పీ విద్య సంఘటన స్థలాన్ని పరిశీలించారు.డ్యాగ్ స్కాడ్ తో తనీఖీలు నిర్వహించారు.ఈ సంధ ర్భంగా సి.ఐ మాట్లాడుతూ మృతురాలు తల్లి ఇచ్చిన ఫిర్యాదు ఆధా రంగా కేసు నమోదు చేసుకుని దార్యాప్తు ప్రారంభించామని తొంద ̆రలోనే మృతికి గల వివరాలు కనిపెట్టడం జరుగుతుందని తెలియజేసారు.

# విద్యార్థులు వారి సృజనాత్మక సామర్థ్యం కలిగి ఉండాలి

**- సాయితేజా విద్యానికేతన్ ఎడ్యుకేషనల్ ఎక్స్ పో ప్రారంభం**

**- విద్యార్థులు తయారు చేసిన 350 పైగా ప్రాజెక్టులు ప్రదర్శన**

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాయవరం మండల కేంద్రంగా స్థానిక సాయితేజా విద్యానికేతన్ లో గురువారం నుంచి మూడు రోజులపాటు జరిగే ఎడ్యుకేషన్ ఎక్స పో ని రాయ వరం మండలం ఎం.పీ.పీ నౌడు వెంకట రమణ, ఎంపీడీవో ఎన్ కీర్తి స్పందన, ఎంఈఓ లు పి ఎల్ ఎన్ మూర్తి,వై సూర్య నారాయణ, ఎస్సై డి.సురేష్ బాబు, సర్పంచులు చంద్రమల్ల రామకృష్ణ, చాట్రాతి జానకి రాంబాబు, టిడిపి సీనియర్ నాయకులు ఉండవల్లి రాంబాబు, డాక్టర్లు జి.గోపి రవితేజ, ప్రత్యూష,వి ఎస్ ఆర్ రూరల్ డిగ్రీ కాలేజీ డైరెక్టర్ ఎం.అమ్మిరెడ్డి, బ్లడ్ అండ్ ఐ డొనర్స్ అధ్య క్షులు వెలగల ఫణి కృష్ణారెడ్డి మరియు పడాల కృష్ణ కమలారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ ఎడ్యుకేషనల్ ఎక్స్పో నందు బయోడైవర్సిటీ, పవర్ హబ్, మినీ మోడల్స్, అవర్ లైవిలీ హుడ్ మరియు లాంగ్వేజ్ క్లబ్ విభాగాలలో 700 మంది విద్యార్థులు తయారు చేసిన 350 కు పైగా ప్రాజెక్టులను ప్రదర్శించారు.వీటిలో ముఖ్యంగా మొబైల్ యాప్ ద్వారా పనిచేసే స్మార్ట్ హెూమ్, మల్టీపర్పస్ రోడ్డు,



స్మార్ట్ హెల్మెట్, ఆటోమేటిక్ రైల్వే గేట్ ,సైకిల్ వాషింగ్ మెషిన్, స్టెమ్ సెల్ టెక్నాలజీ ,మానవ పరిణామ క్రమం, ప్రభావం, భగవద్గీత మొదలగు ప్రాజెక్టులు చూపరులను ఆకర్షించాయి. వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు వారి సృజనాత్మక సామర్థ్యం కలిగి ఉండాలి,విద్యార్థులు వారి ప్రతిభకు పదును పెట్టాలి అప్పుడే విద్యార్థులు మన స్కూల్ కి మంచి పేరు తెచ్చి వారు అవుతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కర్రి. పద్మావతి అకడమిక్ డైరెక్టర్లు కర్రి. సందీప్ రెడ్డి, భానురేఖ,ఏ ఓ పొలిమాటి సుధాకర్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఈ ఎడ్యుకేషనల్ ఎక్స్పోను సుమారు 500 మంది విద్యార్థులు తల్లిదండ్రులు సందర్శించి ప్రాజెక్టులు తయారు చేసిన విద్యార్థులను అభినందించారు.

# మార్చి 21,22,23 తేదీలలో నాంథేడ్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**- రైతాంగ,వ్యవసాయ కూలీల సమస్యలపై ఏఐకేఎంఎస్‌రాజీలేని పోరాటాలు**

**- ఏఐకేఎంఎస్ జాతీయ అధ్యక్షురాలు కామ్రెడ్ పి. టాన్యా పిలుపు**

**- ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి : అశోక్ ఘాయల్,**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** 2025 మార్చి 21, 22, 23 తేదీలలో మహారాష్ట్రలోని నాంథేడ్లో జరిగే అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ 3వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐకేఎంఎస్ జాతీయ అధ్యక్షులు కామ్రెడ్ పి.టాన్యా పిలుపు నిచ్చారు.గురువారం నాడు రాజమహేంద్రవరంలో జరిగిన ఏఐకేఎంఎస్ జాతీయ కార్యవర్గ సమావేశం సందర్భంగా స్థానిక ప్రెస్ క్లబ్లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టాన్యా మాట్లాడుతూ నగల్బరీ, శ్రీకాకుళం,గోదావరిలోయ ప్రతిఘటనా పోరాటాలు దున్నేవానికే భూమి కేంద్రంగానే జరిగాయని అన్నారు. గత 50 సం..రాలకు పైగా రైతు కూలీ సంఘం నాయకత్వంలో పోడు భూములు, అన్యాక్రాంత, సీలింగు, మిగులు, బంజరు, దేవదాయ ధర్మదాయ, అసైన్డ్, పోరంబోకు భూదాన భూముల కోసం పేదలు పోరాడి పది లక్షల ఎకరాలకు పైగా భూములను స్వాధీనం చేసుకుని అనుభవిస్తున్నారని అన్నారు. రైతాంగ సమస్యలపై, వ్యవసాయ కూలీల సమస్యలపై ఏఐకేఎంఎస్ రాజీలేని పోరాటాలు కొనసాగిస్తుందని అన్నారు. వ్యవసాయక విప్లవ సాధన కోసం రైతు, కూలీలు, పీడిత ప్రజానీకం అంతా ఉద్యమించాలని అన్నారు. నేటికే దేశంలో నూటికి 70% శాతం మంది ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయరంగాన్ని భారతపాలకులు ధ్వంసం చేస్తున్నారని విమర్శించారు. "రైతే రాజు", "రైతే దేశానికి వెన్నెముక" వంటి మాటలు నీటిమూటలుగా మారాయని అన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వ్యవసాయరంగాన్ని మరింతగా ఆదానీ, అంబానీ వంటి కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాలను అమలు చేస్తుందని విమర్శించారు. గడిచిన 25 సం?రాలలో మూడు లక్షల మందికి పైగా రైతులు బలైపోయినా, దేశంలో నిరుద్యోగం, బహుముఖ పేదరికం, ఆకలిచావులు విలయతాండవం చేస్తున్న పాలకులకు ఈ సమెత్తు ఆందోళన లేదని ఎద్దేవా చేశారు. మోదీ అడుగు జాడల్లోనే చంద్రబాబు కూటమి ప్రభుత్వం పయనిస్తుందని, బడా కార్పొరేట్ శక్తులకు రెడ్ కార్పెట్ పరుస్తుందని అన్నారు. పేదలకు సెంటు భూమి ఇవ్వడానికి చేతులు రాని ప్రభుత్వం రిలయన్స్ కంపెనీకి మాత్రం 5 లక్షల ఎకరాలను




ఎలా కట్టబెడుతుందని ప్రశ్నించారు. వ్యవసాయ కూలీలకు జీవనోపాధికి పనులు రోజురోజుకీ తగ్గిపోవడం, ఉపాధి హామీ పథకానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తూట్లు పోడవడంతో వలస బాట పడుతున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతాంగ, ప్రజావ్యతిరేక విధానాలపై పేద ప్రజలంతా ఉద్యమించాలని టాన్యా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జాతీయ నాయకులు బి.భాస్కర్, యం. ప్రతాప్రెడ్డి, టి.ప్రకాష్, యు.గనిరాజు, కె. బాలుదొర, డి.పి. పోలయ్య తదితరులు పాల్గొన్నారు.సమావేశంలో జాతీయ నాయకులు బి.భాస్కర్, యం. ప్రతాప్రెడ్డి, టి.ప్రకాష్, యు.గనిరాజు,కె.బాలుదొర, డి.పి. పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో గాంధీ అగ్రగణ్యుడు

**- రాజమహేంద్రి జూనియర్,డిగ్రీ మరియు పీ.జీ. కళాశాల మహాత్మ గాంధీ వర్ధంతి నివాళి**

**రాజమహేంద్రవరం , విశ్వం వాయిస్ న్యూస్:** గురువారం ఉదయం జాతిపిత మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా రాజమహేంద్రి జూనియర్,డిగ్రీ మరియు పీ.జీ. కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్స్ 1, 2 ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో మహాత్మ గాంధీ చిత్రపటానికి రాజమహేంద్రి విద్యా సంస్థల చైర్మన్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి ఎంకేఎస్ ప్రసాద్ తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజమహేంద్రి విద్యా సంస్థల చైర్మన్ టి.కే. విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ మోహన్ దాస్ కరంచంద్ గాంధీ అక్టోబరు 2,1869న జన్మించారని చెబుతూ ఆంగ్లే యుల పాలననుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో గాంధీ అగ్రగణ్యుడు అని వివరిస్తూ, కుష్టి రోగులకు ఆయన సపరియలు చేస్తూ సేవ చేసేవారిని ప్రజలు ఆయన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారనీ సత్యము, అహింసలు గాంధీజీ నమ్మే సిద్ధాంత మూలాలనీ సహాయ నిరాకరణ,




సత్యాగ్రహం గాంధీ ఆయుధాలనీ పంచ కట్టి,చేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రంచేసి అన్ని మతాలూ,కులాలూ ఒకటే అనిమహాత్మ గాంధీజీ చాటారన్నారు .ప్రిన్సిపాల్ ఎం.కె.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ 77వ వర్ధంతి జరుపుకుంటు న్నామని ఆయన అహింసను పరమ ధర్మంగా చెప్పిన మహాత్ముడు అని మహాత్మ గాంధీ బోధనలు నేటికీ అనుసరణీయం అన్నారు.ఈ కార్యక్ర మంలో రాజమహేంద్రి జూనియర్, డిగ్రీ మరియు పీ.జీ. కళాశాల ఎన్.ఎస్.ఎస్.పి.ఓ. దంటు వీరవెంకట్రావు, అధ్యా పకులు ఎం.కుమారి, పి.ప్రశాంతి,శిరీష, లైబ్రేరియన్ విజయ వేణి మరియు ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లు పాల్గొన్నారు.

# బాలికకు కంబాల చేయూత

**- వైద్య ఖర్చులకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం**



**గోకవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మంటల్లో పడి శరీరమంతా కాలిపోయి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికకు విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు చేయూత అందించారు. మంగళవారం రాత్రి బాలిక వైద్య ఖర్చులకు 10,000 (పది వేలు ) రూపాయలు ఆర్థిక సహాయం అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. కోరుకొండ మండలం కాపవరం గ్రామానికి చెందిన ఆకుల సుబ్బారావు, నూకమ్మ దంపతుల కుమార్తె ఆకుల కీర్తి ఈ నెల 12వ తేదీన మంటలో పడిపోయింది. దీంతో బాలిక శరీరమంతా కాలిపోయింది. 17 రోజుల నుంచి విజయవాడ ఆంధ్ర హాస్పిటల్లో చికిత్స పొందుతుంది. బాలిక వైద్య ఖర్చులకు సాయం చేయాలని గోకవరం సీఎండీ ఆఫీస్, బీజేపీ నియోజకవర్గ కార్యాలయం వద్దకు బాలిక బంధువు వచ్చి కంబాల శ్రీనివాసరావుని కోరగా తక్షణమే స్పందించిన ఆయన బాలిక ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని చలించిపోయారు. వైద్య ఖర్చులకోసం బాలిక బంధువు అంజమ్మకు 10,000 (పది వేలు) రూపాయలు అందజేశారు. బాలిక త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సహాయ, సహకారాలు అందిస్తానని, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.

ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టా మంగరాజు, బత్తుల నానాజీ, ఉంగరాల ఆది విష్ణు, పచ్చారి నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# 46మైనర్ ఇరిగేషన్ చెరువులలో 3.23 లక్షల చేప పిల్లల విడుదల

**-కలెక్టర్ ప్రశాంతి**

**-5,300 కుటుంబాలకు జీవనోపాధి**

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** ప్రధానమంత్రి మత్స్యసంపద యోజనపథకం మత్స్యశాఖ ఆధ్వర్యంలో 3.23 లక్షల చేపపిల్లలను, జిల్లాలో ఐదు నియోజకవర్గాలలో 46 మైనర్ ఇరిగేషన్ చెరువులలో మత్స్యకారుల సొసైటీలకు అందుబాటులో ఉండే విధంగా చేప పిల్లలను విడుదల చేసినట్లు జిల్లాకలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. గురువారం రాజానగరం మండలం నందరాడ గ్రామ పంచాయతీ అడుసుమిల్లి వెంకయ్య చెరువులో చేప పిల్లలను ప్రశాంతి చేతుల మీదుగా విడిచిపెట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేపపిల్లలను రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా మత్స్యకార సహకార సంఘాలకు సరఫరా చేసిందన్నారు.జిల్లాలో మైనర్ ఇరిగేషన్ చెరువులలోని చేపల ఉత్పత్తితో పాటు ఉత్పాదకత పెరుగుతుందన్నారు.ఈ చేప పిల్లల వల్ల 32మత్స్యకారుల సహకార సంఘాలులో 5,300 కుటుంబాలకు జీవనోపాధి కలుగుతుందన్నారు.చేప పిల్లలను బయట కొనుగోలుచేస్తే సొసైటీలకు ఆర్థికభారం అవుతుందని ప్రభుత్వమే చేప పిల్లలను మత్స్యకార సొసైటీలకు అందిస్తుందన్నారు. మూడు, నాలుగునెలలలో చేపపిల్లలు పెరిగి, అక్కరకు వస్తాయని తద్వారా వారికి ఆదాయం సమాకూరుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చేపలు అధికంగా లభించడం వలన ప్రజలకు మంచి ప్రోటీన్ గల తాజాఆహారం లభిస్తుందన్నారు.



గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఉన్న చెరువుకు మాత్రమే మత్స్యశాఖ,ప్రభుత్వ మార్గదర్శకాలు మేరకు ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద ఆక్వా జోన్లో ఉన్న చేపల చెరువులకు సబ్సిడీ అందిస్తుందన్నారు.ఇప్పటికే చెరువులు తవ్వి నాన్ ఆక్వా జోన్లో ఉన్నవారికి కూడా ప్రభుత్వ మార్గదర్శకాలు మేరకు పరిమిషన్ ఇచ్చి వారికి కూడా సబ్సిడీని విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి వి కృష్ణారావు, జిల్లా మత్స్య సహకార సంఘం ప్రెసిడెంట్ బలసాడి రంగారావు, ఎంపీడీవో ఝాన్సీ, తాసిల్దార్ జిఎఎల్ఎస్ దేవి,గ్రామ సర్పంచ్ డి వెంకట సూర్యకుమారి అప్పారావు, నందరాడ మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు సుబ్బారావు, ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు,సెక్రెటరీ వీరబాబు తదితరులు పాల్గున్నారు.

## గుమ్మనూరు ఎమ్మెల్యే "జయరాం"

# బలుపు మాటలకు ఖండన..

**జయరాంపై సుమోటాగా కేసు నమోదు చేయాలి.**

**జర్నలిస్ట్స్ డెమోక్రటిక్ రైట్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్.**

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** గుమ్మనూరు ఎమ్మెల్యేపై వ్రాసే వార్తలు తప్పుడు కథనాలు అని నిరూపించుకోవటం చేతకాక బెదిరింపులకు దిగుతున్న ఎమ్మెల్యే జయరాంపై చర్యలు తీసుకోవాలని జె.డి.ఆర్.ఎఫ్ ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్ ధ్వజమెత్తారు. వార్తలు వ్రాసే టప్పుడు అన్ని విధాలుగా ఆలోచించి రాయాలని, అలా కాదని వార్తలు రాస్తే తాట తీస్తానంటూ గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం బలుపు మాటలు మాట్లాడటం మంచి పరిణామాలు కాదన్నారు.జర్నలిస్ట్ ల పనే వార్తలు వ్రాయటం, వాస్తవాలను బాహ్య ప్రపంచానికి తెలియచేయటం అని జయరాం మరువటం తన అవగాహనా రాహిత్యానికి నిదర్శనం అని , తప్పుడు వార్తలు వ్రాసి నట్టేయితే న్యాయపరంగా సమాధానం ఇవ్వాలని,అలా కాకుండా తనకు వ్యతిరేకంగా వార్తలు వ్రాస్తే రైలు పట్టాలపై పడుకోబెడతా నంటు బెదిరించటం చూస్తుంటే విలేకరుల వ్రాసిన వార్తలు జయరాంను భయపెడుతునట్టు కనపడుతుంది.వార్త కదనంలో పచ్చి నిజాలు దాగి ఉన్నట్టు అర్థమైతుంది . పైగా జయరాం గతంలో ఎంతో మందిని పట్టాల పై పడుకోబెట్టిన చరిత్ర తన సొంతం అన్నట్టుగా విలేఖరులను బెదిరించే ధోరణిలో జయరాం హెచ్చిరిక సంఘ విద్రోహ చర్యగా బావించాలి. జర్నలిస్ట్స్ లను బెదిరించటం ఆటవిక పాలనను తలపిస్తుందని, వార్తలో తప్పు ఉంటే నిరూపించుకోవాలని, అలా కాకుండా నేను తోపును అంటు బలుపు మాటలు మాట్లాడితే ప్రజాస్వామ్యం చూస్తు కూర్చోదని , జయరాం వంటి వారికి గుణపాఠం చెప్పటానికి యావత్ జర్నలిస్ట్ సోదరులు అందరు



ఒక వేదిక మీదకు రావాలని , జర్నలిస్ట్ లకు ఏ బలహీనతలు లేవని , ప్రజా హితం ఒక్కటే నని నిరూపిద్దాం. జయరాం పై చర్యలు తీసుకోక పోతే న్యాయపరంగా బుద్ధి చెబుతామని ఆయన హెచ్చిరించారు .. జయరాం విలేఖరులను బెందిరించిన ఘటన గతంలో చాలా మందిని తను రైలు పట్టాలపై పడుకోబెట్టి నట్టు అంగీకరించినట్టు ఎమ్మెల్యే స్వీయ వాంఘ్ములం పైన సుమోటో గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని , విలేఖరులను బెదిరించిన ఘటనపై బే షరతుగా జయరాం క్షమాపణ చెప్పాలని ,జయరాం పై చంద్రబాబు క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని మేడా శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.



## దోనెల పాలెం లో ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం

**రాజీవమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజీవమ్మంగి మండలంలోని ధోనెలపాలెం గ్రామంలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 55 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఎం ఎల్ హెచ్ పిసుష్మ,ఏ ఎన్ ఎం కృష్ణవేణి,104 డిఈఓ శ్రీనివాస్, పైలట్ కనకరాజు,ఆశాలు అంగన్వాడి వర్కర్లు పాల్గొని సేవలుఅందించారు.

## అగ్ని బాధితులకు నిత్యవసర వస్తువులు సహాయం-కృష్ణార్జున ఫౌండేషన్



**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలం, వెంకటాయపాలెం గ్రామంలో ఇటీవల బల్లెం రమణయ్య ఇల్లు ప్రమాదవశాత్తు విద్యుత్ ఘా తాని'కి గురై పూర్తిగా దగ్ధ మవ్వడం వల్ల సర్వం కోల్పోయారు. ఈ బాధిత కుటుంబాన్ని కృష్ణార్జున ఫౌండేషన్అధ్యక్షుడు కాకునూరు కృష్ణార్జున రావు పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత12 సంవత్సరాల నుంచి ఎక్కడ ఏ ఆపద కలిగిన తమ వంతుగా మేము సహాయం చేసుకుంటూ వస్తున్నామని , ఇప్పుడు ఈ కుటుంబానికి కూడా మా వం తు సహాయం చేస్తున్నామని, ఇంకా ఎవరైనా దాతలు ఉంటే ముందుకు వచ్చి వీరికి సాయం చేయవలసింది గా కోరుకుంటున్నా మని అన్నారు.తదుపరి బాధిత కుటుంబానికి బియ్యం, కూరగాయలు, నూనె డబ్బా ,బకెట్టు, చాప, దుప్పట్లు మొదలైన నిత్యవసర వస్తువులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోడే రమేష్ గారు, గోళ్ళ వెంకన్న మొదలైన వారు పాల్గొన్నారు.







## పెండింగ్ వేతనాలు చెల్లించి, ఉద్యోగ భద్రత కల్పించాలి : సీఐటీయూ



**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలంలోని శానిటేషన్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన తర్వాత రాజకీయ వేధింపులతో తొలగించే ప్రయత్నం చేస్తుందని, వేతనాలను సక్రమంగా చెల్లించకుండా కార్మికులను ఇబ్బం దులు గురి చేస్తున్నారని తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించి, ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పల్లపు వెంకట్ కోరారు .గురువారం నాడు కూనవరం లో సోయం రజిని అధ్యక్షతన శానిటేషన్ వర్కర్ల మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ ముఖ్య అతిథులు పాల్గొని మాట్లా డుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అతి తక్కువ వేతన జీవులను తొలగించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఎన్నికలకు ముందు స్కీమ్ వర్కర్లు ఆందోళనలు చేస్తుంటే ఒక మూడు నెలలు ఆగండి రానున్నది మా ప్రభుత్వమే అన్ని సమస్యలు పరిష్కారం చేస్తామని భరోసా ఇచ్చి,ఎన్నికల్లో గెలిచిన తర్వాత కార్మికులను రాజకీయ కారణాలతో తొలగించడం దుర్మార్గమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి వేతనాల బడ్జెట్ కొరకు పోరాటం చేసి బడ్జెట్ ని సాధించుకొని జిల్లా కేంద్రాలకు పంపించుకుంటే , జిల్లా కేంద్రంలో నుండి అధికారులు కార్మికుల అకౌంట్స్ లోకి వేతనాలు వేయడానికి రోజుల తరబడి వేచి చూడవలసిన పరిస్థితి వస్తుందని తెలిపారు. శానిటేషన్ కార్మికులకి నవంబర్ వరకు పడవలసిన వేతనాలు పూర్తిస్థాయిలో పడలేదని తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి అందరికీ వేతనాలు అందించే విధంగా చొరవ తీసుకోవాలని అన్నారు. కార్మికులందరికి పెండింగ్ వేతనాలు చెల్లించి, ఉద్యోగ భద్రత కల్పించాలని, పెరిగిన ధరలక నుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.కార్మికులు అందరూ ఐక్యంగా ఉండాలని, సమస్యలపై ఆందోళనకు సిద్ధమవ్వాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో సిఐటియు నాయకులు శ్రీను, శ్రీదేవి, సీత, శారద, కిరణకుమారి, విజయలక్ష్మి, భూబమ్మ, భద్రమ్మ, లలిత, శెసమ్మ, నాగమణి, నాగ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## తల్లి జన్మనిస్తుంది - హెల్మెట్ పునర్జన్మనిస్తుంది

### భద్రాచలం ఎంవిఐ సంగం వెంకటపుల్లయ్య రోడ్డు భద్రతా అవగాహన సదస్సు




**ఎటపాక / భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ :** తల్లి జన్మనిస్తుంది , హెల్మెట్ పునర్జన్మనిస్తుందని భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకటపుల్లయ్య పేర్కొ న్నారు. రవాణా శాఖ యూ నిట్ కార్యాలయంలో గురువారం 2025 జాతీయ భద్రత మాసోత్సవాలలో భాగంగా సడక్ సురక్ష అభియాన్ – జాగ్రత్తపై ప్రజలకు , యువతకు రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకటపుల్లయ్య రహదారిపై వెళ్తున్న పాదచారులకు, వాహ నదారులకు తగు సూచనలు సలహాలు అం దించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియ మాలను పాటిం చాలని, తోటి వారికి ఎటువంటి ఇబ్బంది కలిగించకుండా ప్ర యాణం చేయాలని, బైక్ మీద ప్రయా ణించేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరిం చాలని, అలాగే కారులో ప్రయాణించే డ్రైవర్ లు సీటు బెల్ట్ తప్పక ధరించాలని వివరించారు. 18 సం వత్సరాలు దాటని (మైనర్లు) పిల్లలకు తల్లి దండ్రులు వాహ నాలు ఇవ్వరాదని, అలా ఇచ్చి ప్రోత్సహించిన వారు శిక్షార్హుల వుతారని, మనమే కాకుండా మన తోటి ప్రయా ణికులను కూడా గమనిస్తూ ప్రయా ణం చేయడం మన బాధ్యత అని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది , వాహనదారులు పాల్గొన్నారు.

## పశువుల పోషణతో ఆర్థిక పురోగతి సాధించండి : సర్పంచ్ సునీత



**డుంబ్రిగూడ, విశ్వం వాయిస్ న్యూస్ :** మూగ జీవులైన పశు వులతో పాటు గొర్రెలు మేకలను పెంచి తద్వారా హార్దిక పురోగతిని సాధిం చాలని గసభ గ్రామపంచాయతీ సర్పంచ్ పాంగి సునీత గిరిజనులకు సూచించారు. మూగజీవాల మరణాలను అడ్డుకట్ట వేసేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పంచాయితీ పరిధిలో గల లోగిలి, మొర్రిగుడ గ్రామాల్లోని బుధవారం పశుసంవర్ధక శాఖ సిబ్బంది నిర్వహించిన పశు వైద్య శిబిరంలో పాల్గొన్న ఆమె మాట్లాడారు. గొర్రెలకు నట్టల మందులతో పాటు కోళ్లకు వ్యాక్సినేషన్, పశువులకు, మేకలకు వైద్య చికిత్సలు అందించిన అనంతరం ఆమె గిరిజనులతో కాసేపు మాట్లాడారు. పశుసంవర్ధక శాఖ సిబ్బంది నిర్వహిస్తున్న పశు వైద్య శిబిరాలను సద్వినియోగ పరుచుకుని మూగజీవాలు మృత్యువాత చల్లకుండా చూడాలన్నారు. మేకలు, గొర్రెలు, కోళ్లు పశువులు పెంచుకోవడం వలన ఎంతో ఆర్థికాభివృద్ధికి దోహదం పడుతుందని అభిప్రాయపడుతూ ఆమె చెప్పారు. అలాగే పశు సంరక్షణ చర్యలు తగిన సమయంలో పాటించి నప్పుడే పశు సంపదనను అధిగమిం చవచ్చని ఆమె అన్నారు.

ప్రభుత్వం పంపిణీ చేస్తున్న టీకాలు, వ్యాక్సిన్లు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గసభ మాజీ సర్పంచ్ పాంగి సురేష్ కుమార్, వార్డుమెంబర్స్ పాంగి సత్యనారాయణ, గసభ వెటర్నరీ అసిస్టెంట్ అప్పారావు, సొవ్వ పంచాయతీ వెటర్నరీ అసిస్టెంట్ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

### చంద్రబాబు నిర్ణయంతో విద్య, వైద్యానికి దూరం కానున్న

## ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులు

- ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తారా?
- కూటమి ప్రభుత్వం నిర్వాకంతో 2450 ఎం.బి.బి.ఎస్ సీట్లు నష్టం
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణతో చర్చించి భవిష్యత్ కార్యాచరణ వెల్లడిస్తాం..
- సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు





**రాజమహేంద్రవరం విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా 11 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు నిర్మాణంలో ఉన్నాయని ఆకళాశాలలు మేము నిర్మించలేమని కూటమి ప్రభుత్వం నేషనల్ మెడికల్ కమిషన్ కు లేఖ వ్రాసి 2025 విద్యా సంవత్సరం 700 వందల ఎం బి బి ఎస్ సీట్లు నష్టం కలిగించేలా చంద్రబాబు ప్రభుత్వం వ్యవ హరించిందని సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు విమర్శించారు. గురువారం ఉదయం స్థానిక సీపీఐ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2022 విద్యా సంవత్సరానికి ఆంధ్ర ప్రదేశ్లో 13 ప్రభుత్వ వైద్య కళాశాలలో ఉన్నాయిని 2023లో ఆనాటి ప్రభుత్వం రూ .8480 కోట్లతో 17 గవర్నమెంట్ మెడికల్ కాలేజీల నిర్మాణం ప్రారం భించారని 2023 సెప్టెంబర్ నాటికి విజయనగరం, రాజమండ్రి, ఏలూరు,మచిలీపట్నం, నంద్యాల లో ప్రారంభించారు కానీ 2024 కి ఐదు గవర్నమెంట్ మెడికల్ కాలేజీలు ఆదోని,మదనపల్లి, మార్కాపురం, పాడేరు, పులివెందులలో ప్రారంభం కావాల్సి ఉండగా పాడేరులో కేవలం 50 సీట్లుతో ప్రారంభించి మిగతా చోట్ల అక్కర్లేదని నేషనల్ మెడి కల్ కమిషన్కు రాసేశారు. 2025, 26 విద్యా సంవత్సరానికి 7 ప్రభు త్వ వైద్య కళాశాలలో అమలాపురం, బాపట్ల, నర్సీపట్నం, పాలకొల్లు, పార్వతీపురం, పిడుగురాళ్లు, పెనుగొండ లో ప్రారంభం కావాలని ఇవన్నీ నిర్మాణంలో దశల్లో ఉన్నాయిని ప్రారంభం కానీ 11 కాలేజీ లను మూసి వేయడానికి సేఫ్ క్లోజ్ కోసం జీవో నెంబర్ 27 జారీ చేసి ఒక కమిటీని ఏర్పాటు చేశారని,ఈ 11 కాలేజీలు ప్రారంభించకపోవడం వల్ల మన ఏపీ విద్యార్థులు 2450 మెడికల్ సీట్లను కోల్పోయిందిని దీంతో ఎస్సీ,ఎస్టీ,బీసీ పేదవిద్యార్థులు వైద్య, విద్యకు దూరమవుతారని మధు అన్నారు.ఇకనుండి డబ్బు ఉన్నవాడు మాత్రమే కోటి రూపాయలు వెచ్చించి ప్రైవేట్ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ లో చేరుతారని దీంతో వైద్యం పూర్తిగా సామాన్యుడికి దూరం కానుంది ఆని అన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్స్ రద్దు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన చంద్రబాబు నాయుడు లోకేష్ బాబు అధికారం లోకి వచ్చిన తర్వాత నేరుగా ప్రభుత్వ వైద్య కళాశాలనే మూసివేసి ప్రయత్నం చేయడం దారుణం అన్నారు,ఏ ప్రభుత్వం అయినా ప్రభుత్వ విద్య వైద్యం ను ప్రోత్సహించాలి అంతేగాని ప్రైవేటు పెట్టుబడి దారులకు వైద్య విద్యను ద్వారాలు తెరవడం దారుణమని మధు అన్నారు గత మూడు రోజులుగా సిపిఐ కార్యాలయానికి 30 మంది వరకు నీట్ రాసిన విద్యార్థులు వారి పేరెంట్స్ వచ్చి కూటమి ప్రభుత్వం చేసిన నిర్వాకాన్ని చెపుతూ వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఆలోచించి కొత్తగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాలలను నిర్మాణాన్ని పూర్తిచేసి మెడికల్ సీట్లు వచ్చే విధంగా ప్రయత్నం చేయాలని లేని యెడల సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణతో సంప్రదించి నీట్ విద్యా ర్థులు తల్లిదండ్రులతో భవిష్యత్తు ఆందోళన చేపడతామని మధు తెలి పారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కె రాంబాబు, సీపీఐ నగర కార్యదర్శి వి కొండలరావు, సహాయ కార్యదర్శి సప్ప రమ ణ, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి పి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## గాదరాడలో మంచినీటి సమస్యకు సత్వరమే పరిష్కారం : బత్తుల

- రెండు ట్యాంకర్లతో మంచినీరు సరఫరా
- శనివారం నుండి సత్యసాయి వాటర్

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం శాసనసభ్యులు బత్తుల బల రామకృష్ణ స్వగ్రామమైన గాదరాడలో ఇందిరమ్మ కాలనీ,దుర్గ నగర్ మహిళలు మంచినీటి కోసం రోడ్ ఎక్కిన విషయం పాఠకులకు విధితమే. శుక్రవారం విషయం తెలుసుకున్న శాసనసభ్యులు బత్తుల వెంటనే స్పందించి, ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు తక్షణమే పరిష్క రించాలని ఆదేశాలు జారీ చేశారు. ఆర్డబ్ల్యూఎస్ ఈఈ వివి గిరి ఆధ్వ ర్యంలో అధికారులు గాదరాడ వెళ్లి, బాధితులతో చర్చించి, ప్రత్యన్మయం ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా ఆర్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం ట్యాంకర్ ద్వారా 8వేల లీటర్లు, సాయంత్రం 8వేల లీటర్ల మంచినీటిని ఇందిరమ్మ కాలనీ, దుర్గనగర్ వాసులకు అందించారు. అదేవిధంగా శుక్రవారం కూడా రెండు పూటలా ట్యాంకర్ ద్వారా మంచినీటిని అందించడానికి చర్యలు తీసుకున్నట్లు గిరి తెలిపారు. పురుషోత్తపట్నం సత్యసాయి మంచినీటి సరఫరా విభాగంలో మోటర్ రెడీ అయిందని,శుక్రవారం మోటార్ అమర్చి యధావిధిగా మంచినీటి సరఫరా జరుగుతుందని బత్తుల తెలిపారు. శనివారం గాదరాడ గ్రామస్తులకు సత్యసాయి వాటర్ అందుబాటులోకి వస్తుందన్నారు. అదేవిధంగా చేతి పంపులను సిద్ధం చేసామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ బి శ్రీనివాస్, సర్పంచ్ దూది కాంతారావు, హరే రామకృష్ణ, నాయుడు గ్రామస్తులు పాల్గొన్నారు.






## మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు ఇవ్వడం మాదిగలకు దక్కిన గౌరవం

*ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి*
*సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి సిఎం రేవంత్ రెడ్డి వర్గీకరణ అమలు చేయకపోతే చావు డప్పులు మోగిస్తాం..*
*ప్రజా గాయకుడు గద్దర్ కు పద్మశ్రీ అవార్డు ఇవ్వడంపై మేము వ్యతిరేకం కాదు*
*రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ అమలుపై స్పష్టమైన విధానం ప్రకటన చెయ్యాలి*
*ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు వెల్లడి..*




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు ఇవ్వడం కోటి మంది మాదిగలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ పేర్కొన్నారు.గురువారం ఉదయం ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామాజిక ఉద్యమకారుడికి భారత ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఇవ్వడం చరిత్రలో ఇదే మొదటిసారి అని అన్నారు. మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు ఇవ్వడం కోటి మంది మాదిగలకు ఇవ్వడంగా భావిస్తున్నామని వివరించారు. మంద కృష్ణ ఎస్సీ వర్గీకరణ ఉద్యమాలతో పాటు మానవీయ ఉద్యమాలు ఎన్నో చేశారని తెలిపారు.గుండె జబ్బు పిల్లలు వైద్యం అందగా వేలాదిమంది మృత్యువాత పడుతుంటే ప్రభుత్వం ఉచిత వైద్యం అందించాలని ఉద్యమం చేపట్టిన కారణంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకం తీసుకువచ్చారని తెలిపారు. అలాగే దివ్యాంగులు, వితంతువులు, వృద్ధులు గౌరవంగా జీవించేందుకు లక్షలాదిమందితో ఉద్యమం చేపట్టి వారికి రూ 4వేల రూపాయలు పెంచే విధంగా ఉద్యమించారని అన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం తిరిగి అమలు చేసేందుకు ఉద్యమం చేసి ఆ చట్టాన్ని పునరుద్ధరించారని అన్నారు. మానవీయ కోణంలో అనాధ పిల్లల కోసం రాష్ట్రప్రభుత్వం హాస్టల్స్ ఏర్పాటు చేసి బాధ్యత ప్రభుత్వం తీసుకునే విధంగా సామాజిక ఉద్యమం చేశారని అన్నారు. సామాజిక ఉద్యమ కారుడికి పద్మశ్రీ అవార్డు ఇచ్చిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీకే దక్కుతుందని అన్నారు. ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్షల డప్పులు వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రజలను సమీకరించేందుకు రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 1వ తేదీన ఏడుగురు సభ్యుల సుప్రీంకోర్టు తీర్పు ఇస్తూ ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాల వారీగా చేసుకోవచ్చునని తీర్పు ఇచ్చిం దని తీర్పు వచ్చిన 15 నిమిషాలలో అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తారని చట్టబద్ధంగా ఆలస్యమైతే ఆర్డినెన్స్ తెచ్చి మరి అమలు చేస్తానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. కొందరికి ఒత్తిడి మేరకు ఎస్సీ వర్గీకరణ త్వరలో జాతీయం చేస్తున్నారని అన్నారు. తెలం గాణలో ఎస్సీ వర్గీకరణ చేయకుండానే ఉద్యోగాలు భర్తీ చేస్తున్నారని అన్నారు. ఫిబ్రవరి 7వ తేదీ లోపు ఎస్సీ వర్గీకరణ అమలు పై స్పష్టమైన విధానం ప్రకటించాలని డిమాండ్ చేశారు. వర్గీకరణపై చర్యలు తీసుకోకపోతే హైదరాబాదులో రేవంత్ రెడ్డికి చావు డప్పులు మోగిస్తామని హెచ్చరించారు. వర్గీకరణకు అనుకూల చర్యలు చేపడితే విజయోత్సవ డప్పులు మ్రోగిస్తామని అన్నారు. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు ఎస్సీ వర్గీకరణ చేస్తానని సానుకూలంగా స్పందించారని దీనికి అనుకూలంగా రాజీవ్ రంగ మిశ్రా కమిషన్ వేసి 59 ఉప కులాలకు ప్రభుత్వ ఫలాలు అందే విధంగా చర్యలు చేపట్టారని అన్నారు. చంద్రబాబు పై తమకు విశ్వాసం ఉందని అన్నారు. ఆంధ్రప్రదేశ్లో మెగా డీఎస్సీ, పోలీస్ రిక్రూట్మెంట్, గ్రూప్ 1, గ్రూప్ 2, ఆర్టీసీ ఉద్యోగాల నియామకం ప్రక్రియ నిలుపుదల చేసి రాజీవ్ రంగామిశ్రా కమిషన్ నివేదిక ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరారు. ప్రజా గాయకుడు గద్దర్ కు ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటిస్తే తమకు అభ్యంతరం లేదని అన్నారు. ప్రభుత్వ విధానాలపై ఏ విధమైన వ్యాఖ్యలు చేయమని అన్నారు. ఎమ్మార్పీఎస్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు సుబ్బారావు మాదిగ ,ఎమ్మెస్పీ జాతీయ నాయకులు వైరాల అప్పారావు మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ రాష్ట్ర వ్యాప్త పర్యటన భాగంగా తూర్పుగోదావరి జిల్లా విచ్చేసారని తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నాయకుల సమావేశం సుబ్బారావునగర్ బాబు జగజ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్లో జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాదులో జరగనున్న లక్ష డబ్బులు వేల గొంతులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు గడ్డం వినోద్ మాదిగ, ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ వైరాల అప్పారావు మాదిగ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి అనపర్తి సూరి (డాన్),నగర అధ్యక్షులు తోలేటి రాంప్రసాద్,వైరాల రమేష్ మాదిగ,యందం గోవింద్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ కి ఘన నివాళులు



**సత్తెనపల్లి, విశ్వం వాయిస్ న్యూస్:** సత్తెనపల్లిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయం నందు ఈరోజు జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి. గాంధీజీ ని మనసులో స్మరించుకొని వారి సేవలను అందరికీ ఒకసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ తులసి సాంబశివరావు, వైస్ చైర్మన్ నాగూర్ మీరా, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు నాయక్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పడాల శివారెడ్డి, నియోజకవర్గ నాయకులు పక్కాల సూరిబాబు, బాస్ లింగారెడ్డి, ముప్పాళ్ళ మండల పార్టీ అధ్యక్షులు నక్క శ్రీనివాసరావు, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు రాయపాటి పురుషోత్తం, రాజుపాలెం మండల పార్టీ అధ్యక్షులు వేపూరి శ్రీనివాసరావు, నకరికల్లు మండల అధ్యక్షులు భవనం రాఘవరెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొని గాంధీజీ కి ఘనంగా నివాళులర్పించారు.



## ప్రియాంక చోప్రా ఇన్‌స్టాగ్రామ్ జర్నీ

ప్రియాంక చోప్రా తన ఇటీవలి హైదరాబాద్ పర్యటనలో తన ఇన్‌స్టాగ్రామ్ అప్‌డేట్‌ల ను తక్కువగా ఉంచినప్పటికీ, ఆమె ఫీడ్ చక్కదనం, శైలి మరియు ప్రయాణ సాహసాల యొక్క ఆకర్షణీయమైన మిశ్రమంగా మిగిలిపోయింది. ప్రస్తుతం నగరంలో ఎస్ఎస్ఎంబి 29 వర్క్‌షాప్ కోసం మహేష్ బాబుతో మరియు ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో, ప్రియాంక యొక్క సోషల్ మీడియా ఆమె విభిన్న ప్రపంచంలోకి ఒక విండోను అందిస్తుంది. ఆమె ఆఫ్రికన్ బ్యాక్‌డ్రాప్ అడ్వెంచర్ ఫిల్మ్ కోసం సన్నాహాల్లో నిశ్శబ్దంగా మునిగిపోయినప్పుడు, ఆమె గత ఇన్‌స్టాగ్రామ్ ఫోటోలు ఆమె శక్తివంతమైన వ్యక్తిత్వాన్ని ప్రదర్శిస్తాయి. అద్భుతమైన ఫోటోషూట్‌ల నుండి ట్రావెల్ డైరీల వరకు, ప్రియాంక యొక్క ఇన్‌స్టాగ్రామ్ ఆమె బహుముఖ జీవితానికి ప్రతిబింబం. ఆమె ఐకానిక్ స్టైల్ మూమెంట్‌లు, కోచర్ దుస్తులలో ఆకర్షణీయమైన ఫోటోషూట్‌లు వంటివి నిరంతరం ప్రేరణనిస్తాయి. ఆమె రెడ్ కార్పెట్‌పై పోజులిచ్చినా లేదా దేవాలయంలో ప్రశాంతతను అనుభవిస్తున్నా, ప్రతి పోస్ట్ దయ మరియు విశ్వాసం యొక్క కథను చెబుతుంది. ఆమె అనుచరులు తదుపరి అప్‌డేట్‌తో ముడిపడి ఉన్నారు, ఆమె ఈ ఉత్తేజకరమైన కొత్త సినిమా ప్రయాణాన్ని ప్రారంభించినప్పుడు తెరవెనుక గ్లింప్‌ల కోసం ఆసక్తిగా ఉన్నారు.


సినీ వాయిస్ CINEMA

## హిట్ కొట్టి తెలుగులో మరో ఛాన్స్ కొట్టేసిన హర్యానా భామ



హర్యానా భామ యుక్తి తరేజాకు తెలుగు లో ఓ మంచి ఛాన్స్ దక్కింది. తను హీరోయిన్ గా నటించిన మలయాళీ సినిమా మార్కో భారీ హిట్ గా నిలిచింది. ఆ సినిమా హిట్ అవడంతో యుక్తికి ఇప్పుడు తెలుగులో మరో అవకాశం దక్కింది. ఎందుకంటే యుక్తి తరేజా ఇప్పటికే తెలుగులో ఓ సినిమా చేసింది. కానీ ఆ సినిమా హిట్ కాకపోవ డంతో తర్వాత టాలీవుడ్ లో కనిపించ కుండా పోయింది. నాగశౌర్య హీరోగా 2023లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన రంగబలి సినిమాలో యుక్తినే హీరోయిన్. రంగబలి సినిమా తర్వాత యుక్తికి తెలుగులో వరుస ఆఫర్లు వస్తాయని అందరూ అనుకున్నారు కానీ అమ్మడికి లక్ కలిసిరాకపోవడంతో టాలీవుడ్ నుంచి ఆఫర్లు రాలేదు. ఈ గ్యాప్‌లో యుక్తి మలయాళంలో చేసిన మార్కో సినిమా రీసెంట్‌గా రిలీజై మంచి హిట్ అందు కుంది. ఇప్పుడు మార్కో సినిమా హిట్ అవడంతో అందరి ఫోకస్ యుక్తి తరేజా వైపు మళ్లింది. ఈ నేపథ్యంలో అమ్మడిని కిరణ్ అబ్బవరం సినిమాలో హీరోయిన్‌గా ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. రాజేష్ దండా నిర్మించనున్న కె ర్యాంప్ సినిమా కోసం యుక్తిని తీసుకున్నట్లు సమాచారం. కె ర్యాంప్ కథ బాగా వచ్చిందని ఆల్రెడీ టాక్ వినిపిస్తుంది. ఈ సినిమా కూడా హిట్ అయితే యుక్తికి తెలుగు నుంచి అవకాశాలు క్యూ కట్టే ఛాన్సుంది. 2019లో మోడలింగ్‌తో కెరీర్‌ను స్టార్ట్ చేసిన అమ్మడు తర్వాత ఎంటీవీ సూపర్ మోడల్ ఆఫ్ ది ఇయర్‌లో 4వ ప్లేస్ సాధించి అందరినీ ఆకర్షించింది. తర్వాత ఎన్నో కమర్షియల్ యాడ్స్ లో నటించగా ఆ టైమ్ లోనే యుక్తికి నాగశౌర్య సరసన నటించే అవకాశం దక్కింది. హర్యానాకు దగ్గరలోని కైతల్ ప్రాంతంలో పర్వీన్ తరేజా, రీటా తరేజా జంటకు 2000వ సంవత్సరంలో జన్మించిన యుక్తి తరేజా యాక్టింగ్‌పై ఉన్న ఇంట్రెస్ట్ తో మోడలింగ్ రంగంలోకి అడుగు పెట్టింది. ఆ తర్వాత ఇమ్రాన్ హష్మీ చేసిన లూట్ గయే మ్యూజిక్ ఆల్బమ్‌లో మొదటిసారిగా కనిపించింది. ఆ సాంగ్‌లో తనకు స్క్రీన్ స్పేస్ తక్కువైనప్పటికీ తర్వాత మాత్రం అమ్మడికి పలు ఆఫర్లు దక్కాయి.

## అమ్మభాష మీద మమకారం అంటే ఇది కదా?



హీరో అంటే.. వెండి తెర మీద హీరోయిజం చూపించటమేనా? తెర మీద దర్శకుడు చెప్పింది తూచా తప్పకుండా చేసే యటం ద్వారా కోట్లాది మంది మనసుల్ని దోచేసి.. వందల కోట్లు సంపాదించేటోళ్లు చాలామంది నటులు ఉండొచ్చు. కానీ.. వారిలో కొందరు మాత్రం జనం గుండెల్లో నిలిచిపోతారు. తాను పుట్టిన ప్రాం తం.. తన జాతి కోసం వారు వ్యవ హరించే తీరు.. వారు ప్రదర్శించే కమిట్ మెంట్‌కు ఫిదా కాకుండా ఉండలేం. తాజాగా అలాంటి తీరునే ప్రదర్శించారు కోలీవుడ్ విలక్షణ నటుడు విజయ్ సేతుపతి. తాజాగా ఆయన కేంద్రానికి ఒక విజ్ఞప్తి చేశారు. నిజానికి లక్షలాది మంది ప్రజలు ఎదుర్కొనే ఈ సమస్యను ఆయన అప్పీల్ చేసిన తీరు చూస్తే.. ఇలాంటోడు కదా అసలుసిసలు రియల్ హీరో అనుకోకుండా ఉండలేం ఇంతకూ ఆయనేం చేశారంటే.. పాన్ కార్డుకు సంబంధించిన సమాచారాన్ని కార్డు మీద ఇంగ్లిషు.. హిందీలోనే కాకుండా తమిళంలోనూ అందుబాటులో ఉంచాలని కోరారు. తాజాగా ఒక ఈవెంట్‌లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. పాన్ కార్డు వివరాలు ప్రస్తుతం హిందీ.. ఇంగ్లిషు భాషల్లోనే అందబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కారణంగా.. ఈ రెండు భాషలు రాని వారు పాన్ కార్డు అప్‌డేట్ విషయంలో ఇబ్బం దులు ఎదుర్కొంటున్న విషయాన్ని తెర మీదకు తీసుకొచ్చారు. తమిళ భాషను యాడ్ చేయటం కష్టమైనప్పటికి ప్రయత్నిం చాలన్నారు. పాన్ కార్డు వెబ్‌సైట్ తమిళ భాషలో సమాచారం అందుబాటులో ఉంటే మరింత మందికి చేరువ అవుతుందన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎదుర్కొనే సామాన్య అంశాల్ని సినీ హీరోలు.. ప్రముఖులు ప్రస్తావించటం ద్వారా.. ప్రభుత్వాలు వెంటనే స్పందించే వీలు ఉంటుందన్న విషయాన్ని మర్చిపోకూడదు.

క్రీడా వాయిస్

## పిట్ట కొంచెం కూత ఘనం.. 14 ఏళ్ల వయసులోనే 3 స్వర్ణాలు !




నేషనల్ గేమ్స్ 2025లో భారత స్విమ్మర్ దినిధి దేసింగు సత్తా చాటింది. మూడు స్వర్ణాలు గెలిచి ఔరా అనిపించింది. గతేడాది పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు ప్రాతినిథ్యం వహించిన ఈ 14 ఏళ్ల కర్ణాటక స్విమ్మర్.. తాజాగా జాతీయ క్రీడల్లో దుమ్ము రేపింది. బుధవారం జరిగిన మహిళల 200 మీటర్ల ఫ్రీస్టైల్‌లో దినిధి(2 నిమిషాల 3.24 సెక్లను)తో సరికొత్త రికార్డ్‌ను నమోదు చేసింది. ఈ క్రమంలో మూడేళ్ల క్రితం హాషిక నెలకొల్పిన 2 నిమిషాల 7.08 సెకన్ల రికార్డ్‌ను బ్రేక్ చేసింది. ఢిల్లీకి చెందిన భవ్య(2 నిమిషాల 8.68 సెకన్లు), మహారాష్ట్ర స్విమ్మర్ అదితి(2 నిమిషాల 9.74 సెకన్లు) సిల్వర్, బ్రాంజ్ మెడల్ సాధించారు. 100 మీటర్ల బటర్‌ఫ్లైలోనూ దినిధి(1నిమిషం 3.62 సెకన్లు) స్వర్ణం సాధించింది. కర్ణాటకకే చెందిన నైషా(1 నిమిషం 4.81 సెకన్లు), ఒడిషా స్విమ్మర్ శ్రిష్టి( 1 నిమిషం 5.20 సెకన్లు)తో రజత, కాంస్య పతకం గెలుచుకున్నారు. 4%ళ%100 మీటర్ల ఫ్రీ స్టయిల్ రిలే జట్టు స్వర్ణం నెగ్గడంలోనూ దినిధి కీలకపాత్ర పోషించింది. దాంతో దినిధి ఖాతాలో మూడు స్వర్ణాలు చేరాయి. ఈ టీమ్ ఈవెంట్‌లో కర్ణాటక 4 నిమిషాల 1.58 సెకన్ల సమయంలోనే రేసు పూర్తి చేసి అగ్రస్థానంలో నిలిచింది. మహారాష్ట్ర(4 నిమిషాల 2.17 సెకన్లు), తమిళనాడు(4 నిమిషాల 8.81 సెకన్లు) రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. 14 ఏళ్ల వయసులోనే మూడు స్వర్ణాలు గెలిచిన దినిధి దేసింగుపై నెటిజన్లు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. 'పిట్ట కొంచెం కూత ఘనం'అని కొనియాడుతున్నారు. మరో ఒలింపిక్ స్విమ్మర్ శ్రీహరి నటరాజ్.. రెండు గోల్డ్ మెడల్స్ గెలిచాడు. స్విమ్మర్ల అసాధారణ ప్రదర్శనతో తొలి రోజు పోటీలు ముగిసే సరికి కర్ణాటక 5 స్వర్ణాలు, 2 రజతాలతో అగ్రస్థానంలో నిలిచాయి. తెలుగు రాష్ట్రాలు ఇంకా ఖాతా తెరవలేదు.

## కిక్కిరిసిన స్టేడియం.. దద్దరిల్లిన ఆర్‌సీబీ నామస్మరణం !




టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ రంజీ మ్యాచ్‌కు అనూహ్య ప్రేక్షకాదరణ లభించింది. 12 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత విరాట్ కోహ్లీ రంజీ బరిలో నిలవగా.. ఈ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా చూసేందుకు అభిమానులు పోటెత్తారు. తమ అభిమాన ఆటగాడిని ప్రత్యక్షంగా చూసేందుకు వేలాదిగా తరలి వచ్చారు. దాంతో ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం ప్రేక్షకులతో కిక్కిరిసిపోయింది. విరాట్ కోహ్లీ, ఆర్‌సీబీ నామస్మరణ తో స్టేడియం దద్దరిల్లుతోంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. గత మూడు నెలలుగా టీమిండియా దారుణంగా విఫలమవుతుండటంతో బీసీసీఐ కఠిన నిబంధనలను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. అందుబాటులో ఉన్న టీమిండియా ఆటగాళ్లంతా దేశవాళీ క్రికెట్ ఆడాలని బీసీసీఐ అల్టిమేటం జారీ చేసింది. దాంతో అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలికిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు రంజీ ట్రోఫీ ఆడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ ఇద్దరితో పాటు ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌కు దూరంగా ఉన్న టీమిండియా ఆటగాళ్లు కూడా రంజీ ట్రోఫీ బరిలోకి దిగాల్సి వచ్చింది. ఇప్పటికే స్టార్ ఆటగాళ్లంతా దేశవాళీ క్రికెట్‌లోకి రీఎంట్రీ ఇచ్చారు. అయితే మెడ నొప్పితో గత రంజీ మ్యాచ్ ఆడని కోహ్లీ.. గురువారం సౌరాష్ట్రతో ప్రారంభమైన ఆఖరి లీగ్ రంజీ మ్యాచ్‌లో ఢిల్లీ తరఫున బరిలోకి దిగాడు. ఈ మ్యాచ్‌కు ప్రేక్షకులను అనుమతించడంతో ఫ్యాన్స్ పోటెత్తారు. ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా ప్రవేశం కల్పించడంతో వేలాది సంఖ్యలో అభిమానులు హాజరయ్యారు. ఉదయం 3 గంటల నుంచే స్టేడియం బయట క్యూ కట్టారు. కోహ్లీ, ఆర్‌సీబీ అంటూ నినాదాలు చేస్తున్నారు. ఢిల్లీ స్టేడియంలోని ప్రతీ స్టాండ్ ప్రేక్షకులతో నిండిపోయింది. భద్రతా కారణాలతో కొంత మంది అభిమానులు పోలీసులు అనుమ తించలేదని తెలుస్తోంది.ఓ ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌కు భారీ సంఖ్యలో ప్రేక్షకులు హాజరవ్వడం ఇదే తొలిసారని కామెంటేటర్లు తెలిపారు. స్టేడియానికి భారీ సంఖ్యలో హాజరైన అభిమానులకు విరాట్ కోహ్లీ ధన్యవాదాలు తెలిపాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. కోహ్లీ ఫామ్‌లో లేకపోయినా.. అతనిపై అభిమానం జనాలకు తగ్గలేదని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. 'ఏంటయ్యా ఇది.. ఒక మనిషిని ఇంతలా ఆరాధిస్తారా?'అనే మీమ్స్‌ను ట్రెండ్ చేస్తున్నారు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఢిల్లీ ఫీల్డింగ్ ఎంచుకోగా.. బ్యాటింగ్‌కు దిగిన సౌరాష్ట్ర 21 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది. నవ్‌దీప్ సైనీ ఓ వికెట్ తీయగా.. సిద్ధాంత్ శర్మ రెండు వికెట్లు పడగొట్టాడు. కోహ్లీ కోసమే ఈ మ్యాచ్‌ను జియోసినిమా ప్రత్యక్ష ప్రసారం చేస్తుండటం విశేషం. ముందుగా ఈ మ్యాచ్‌కు లైవ్ లేకపోగా.. కోహ్లీ బరిలోకి దిగుతుండటంతో అతని క్రేజ్‌ను క్యాష్ చేసుకునేందుకు జియో సినిమా ముందుకు వచ్చింది.

## కోహ్లీ రంజీ రికార్డ్స్.. ఎన్ని సెంచరీలు బాదాడో తెలుసా?



రంజీ మ్యాచ్ ఆడేందుకు టీమిండియా స్టార్ బ్యాటర్ కోహ్లీ సిద్ధమైన సంగతి తెలిసిందే. దాదాపు 13 ఏళ్ల తర్వాత దేశవాళీ క్రికెట్ రంజీ ఆడనున్నాడు. జనవరి 30న దిల్లీ తరఫున బరిలోకి దిగబోతున్న అతడు రైల్వేస్ జట్టుతో తలపడనున్నాడు. ఇప్పటికే ఈ మ్యాచ్ కోసం దిల్లీలోని అరుణ్ జెట్లీ స్టేడియంలో ప్రాక్టీస్ కూడా మెదలుపెట్టాడు. అయితే రీసెంట్ గా జరిగిన ఆస్ట్రేలియా పర్యటనలో నిరాశపరిచిన విరాట్.. ఫామ్ అందిపుచ్చుకోవడం కోసం ఈ రంజీ మ్యాచ్ ఆడనున్నాడు. దీంతో కోహ్లీ ఈ మ్యాచ్ లో ఎలాంటి ప్రదర్శన చేస్తాడో అని క్రికెట్ అభిమానులంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో విరాట్ కోహ్లీ గతంలో రంజీ మ్యాచులలో ఎలాంటి ప్రదర్శన చేశాడు, ఎన్ని పరుగులు చేశాడు, ఎలాంటి రికార్డులు సాధించాడు వంటివి తెలుసుకుందాం.కోహ్లీ 2006 నవంబర్ లో దిల్లీ జట్టు తరఫున రంజీ ట్రోఫీ అరంగేట్రం చేశాడు. తొలి మ్యాచ్ లో తమిళనాడుపై ఆడాడు. ఈ మ్యాచ్ లో కోహ్లీ నెం.5 స్థానంలో బ్యాటింగ్ చేశాడు. 25 బంతుల్లో 10 పరుగులు చేశాడు. తన తొలి రంజీ సెంచరీని 2007-08లో రాజస్థాన్ పై బాదాడు కోహ్లీ. ఈ మ్యాచ్ లో తొలి ఇన్నింగ్స్ లో 19 పరుగులకు ఔటైన కోహ్లీ, రెండో ఇన్నింగ్స్ లో 192 బంతుల్లో 106 రన్స్ చేశాడు. మొత్తంగా ఆరేళ్ల పాటు రంజీ బరిలోకి దిగిన విరాట్.. చివరిగా 2012 నవంబర్ లో ఉత్తర ప్రదేశ్ పై మ్యాచ్ ఆడాడు. మొత్తంగా 23 రంజీ మ్యాచులు ఆడి 1547 పరుగులు చేశాడు. అందులో 5 సెంచరీలు ఉన్నాయి. 2006-07 - 6 మ్యాచులు, 257 పరుగులు, ఒక హాఫ్ సెంచరీ, అత్యధిక స్కోర్ 90 2007-08 - 5 మ్యాచులు, అత్యధిక స్కోర్ 43.

**విశ్వంవాయిస్ తెలుగుదినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు**

- భక్తి వాయిస్
- బిజినెస్ వాయిస్
- సినీ వాయిస్
- క్రైం వాయిస్
- కెరీర్ వాయిస్
- క్రీడా వాయిస్
- హెల్త్ వాయిస్
- కిడ్స్ వాయిస్
- కిసాన్ వాయిస్
- సక్సెస్ వాయిస్
- తీర్పు వాయిస్
- వనిత వాయిస్
- విద్యా వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com